# మనం

అనంతపురం/శ్రీ సత్యసాయి జిల్లా

శనివారం | ఫిబ్రవరి 18 | 2023 | పేజీలు 11





## సచివాలయ వీఆర్వోపై
# అవినీతి ఆరోపణలు



మండల కేంద్రంలోని సచివాలయం నాలుగులో వీఆర్వో గా బాధ్యతలు నిర్వహిస్తున్నటువంటి ఉద్యోగిపై తారస్థాయిలో అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. విధి నిర్వహణలో ప్రజలకు రైతులకు సహాయ సహకారాలు అందించాల్సింది పోయి అధికార పార్టీ నాయకుల భజన చేస్తూ బుక్కరాయసముద్రం రెవెన్యూ గ్రామానికి వీఆర్వోలుగా విధులు నిర్వహిస్తున్నటువంటి ఒకరు ఇద్దరి మాట వింటూ రైతులకు బుక్కరాయసముద్రంలోని ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నాడని గ్రామంలోని పలువురు రైతులు, ప్రజలు ఎమ్మార్వో కార్యాలయం వద్దనే చర్చించుకుంటున్నారు.

మనం 11



నేడే మహాశివరాత్రి పర్వదినం

04





## నిజం నిప్పులాంటిది.

\- మాజీ ఎమ్మెల్యే జెసిపిఆర్

మిగతా 10 ▸▸



## ఎస్.ఐ ఉద్యోగాల ప్రిలిమినరీ వ్రాత పరీక్షలకు భద్రతా ఏర్పాట్లు.

05

## ఎన్నికల ప్రవర్తన నియమావళి
# పక్కాగా అమలు జరగాలి.



సత్యసాయి జిల్లా డి.ఆర్.ఓ. పి.కొండయ్య

11

పుట్టపర్తి. ఫిబ్రవరి 17 మనం న్యూస్

పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీల ఎన్నికల నోటిఫికేషన్ జారీ నాటి నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళి పక్కాగా అమలు చేయాలని డిఆర్ఓ పి.కొండయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం పుట్టపర్తి కలెక్టరేట్లోని డిఆర్ఓ ఛాంబర్ లో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సంబంధిత నోడల్ అధికారులతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ అనంత - కడప - కర్నూలు పశ్చిమ రాయలసీమ నియోజకవర్గ పట్టభద్రులు, ఉపాధ్యాయ స్థానాలతో పాటు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరగనున్నాయ న్నారు. ఇప్పటికే ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఎన్నికల నియమావళి అమలుకు ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలన్నారు.

జిల్లా వ్యాప్తంగా 21 మంది జిల్లా అధికారులను నోడల్ అధికారులుగా నియమించడం జరిగిందన్నారు. షెడ్యూల్ ప్రకారం నిర్దేశిత ప్రక్రియ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి సజావుగా, పకడ్బందీగా అమలు కావడానికి ప్రతి ఒక్కరూ బాగా పనిచేయాలన్నారు. మార్చి 13న జరగనున్న ఎన్నికల కోసం జిల్లాలో 54 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు పక్కాగా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ కు ఓ మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.



## ఎన్నికల నియమావళి పర్యవేక్షణకు ప్రత్యేక టీములు.

- ఎంపీడీవో నేతృత్వంలో మండలానికో పర్యవేక్షణ టీమ్ ఏర్పాటు.
- 39 టీములు, 8 ఫ్లయింగ్ స్క్వాడ్లు.
- జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సీ) కేతన్ గార్గ్.

మిగతా 05 ▸▸

# గృహ సారథులే జగనన్న విజయ సారథులు





**ఉరవకొండ, ఫిబ్రవరి 17,మనం న్యూస్ :**

నేటి గృహ సారథులే రేపటి జగనన్న విజయ సారథులని వచ్చే ఎన్నికల్లో వైస్సార్సీపీ గెలిపించే బాధ్యత మీదేనని ఉరవకొండ ఇంచార్జ్ వై. విశ్వేశ్వరరెడ్డి, పరిశీలకులు శ్రీనివాసులు, జెడ్పి ఛైర్ పర్సన్ గిరిజమ్మ అన్నారు.బెలుగుప్పలో జేసిఎస్ మండల కన్వీనర్ దుద్దేకుంట రామాంజనేయులు అధ్యక్షతన సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లకు శిక్షణ తరగతులు శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఉరవకొండ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి, చిత్తూరు జెడ్పి చైర్మన్, నియోజకవర్గ పరిశీలకులు శ్రీనివాసులు, జెడ్పి ఛైర్ పర్సన్ గిరిజమ్మ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా చేసుకొని గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు సమన్వయంతో పని చేయాలని వారు సూచించారు. ఎందుకంటే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ మున్ముందు కూడా అందాలంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ గెలిపించాలన్నారు.మీరంతా ఎలా పని చేయాలంటే చంద్రబాబు నాయుడుకు ఇవే చివరి ఎన్నికలు అయ్యేలా పనిచేయాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు అనేక హామీలిచ్చి ఒక్కటి కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసగించారన్నారు. ప్రతిపక్ష నాయకుడి హోదాలో సీఎం జగన్ నవరత్నాలు ప్రకటించి ప్రభుత్వం ఏర్పడ్డాక మూడున్నరేళ్లలో 98 శాతం హామీలను నెరవేర్చార న్నారు. 2024లో జరిగే ఎన్నికల్లో మరోసారి కనుక తెలుగుదేశం పార్టీని మనం ఓడిస్తే ఇక ఆ పార్టీ భూస్థాపితం అవుతుందన్నారు. మరోవైపు చంద్రబాబు నాయుడు ఎల్లో మీడియా ఎంత గింజుకుని ప్రచారం చేసినప్పటికీ లోకేష్ పాదయాత్రకు ప్రజా స్పందన కరువైందని వారు ఎద్దేవాచేశారు. లోకేష్ పాదయాత్రను ప్రజలు పట్టించుకోవడమే మానేశారన్నారు. ఇదంతా జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలన వల్లే ప్రజలు.. ప్రతిపక్షాలకు మద్దతు ఇవ్వడం లేదని చెప్పారు.ఒకవేళ ప్రజల్లో జగన్ పై వ్యతిరేకత ఉంటే లోకేష్ కు ప్రజలు బ్రహ్మరథం పట్టేవారని కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. అందుకే పరిస్థితులు అనుకూలం గా ఉన్నాయని మనం మరింత కష్టించి పని చేస్తే జగన్మోహన్ రెడ్డి చెబుతున్న 175 స్థానాల లక్ష్యానికి చేరుకోవన్నారు.ఈకార్యక్రమంలో బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వీరన్న, ఎంపీపీ పెద్దన్న, వైస్ ఎంపీపీ పుష్పావతి, సింగిల్ విండో అధ్యక్షుడు శివలింగప్ప, నాయకులు త్రిలోక్ రెడ్డి, వైఎస్సార్సీపీ సర్పంచ్ లు,ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

- పార్టీ బలోపేతానికి సమన్వయంతో కృషి చేయాలి
- టీడీపీ దుష్ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టె ప్రయత్నం చేస్తోంది.. దీన్ని తిప్పి కొట్టాలి
- చంద్రబాబు కు ఇవే చివరి ఎన్నికలు అయ్యేలా పని చేయాలి
- టీడీపీని ఈసారి ఓడిస్తే ఆ పార్టీ ఇక భూస్థాపితమే
- బెలుగుప్పలో మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి, పరిశీలకులు శ్రీనివాసులు, జెడ్పి ఛైర్ పర్సన్ గిరిజమ్మ

## విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించాలి.

### సిరుగుప్ప డివైస్ పి వెంకటేష్



**బళ్లారి ఫిబ్రవరి 17, మనం ప్రతినిధి** :విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, సిరిగుప్ప డి వై ఎస్ పి, వెంకటేష్ పేర్కొన్నారు. సిరుగుప్ప పట్టణంలోని గురు భవనంలో ఎస్.ఎస్.ఎల్.సి విద్యార్థుల కోసం బి సి ఎం శాఖ ఏర్పాటుచేసిన ప్రత్యేక శిక్షణా తరగతులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థికి పదవ తరగతి అన్నది ఒక ముఖ్యమైన భాగమని, ఇందులో ఉత్తీర్ణత సాధిస్తే, జీవితంలో ఉన్నతంగా స్థిరపడేందుకు మొదటి మెట్టుగా వివరించారు. పరీక్ష సమయాలలో విద్యార్థులు కాలాన్ని వృధా చేయకుండా శ్రద్ధతో చదువుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో తహసిల్దార్ ఎన్ ఆర్ మంజునాథ స్వామి, తాలూకా విద్యాశాఖ కోఆర్డినేటర్ తమ్మన గౌడ పాటిల్, తాలూకా బి సి ఎం అధికారి ఏ గాదిలింగప్ప బిజెపి హమార్చ తాలూకా అధ్యక్షుడు ఎమ్మెస్ సిద్ధప్ప, జిల్లా అక్షరాస్యత సభ్యుడు అబ్దుల్ నబి, సామాజిక కార్యకర్త మహమ్మద్ నౌషాద్ అలీ, వివిధ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల పాలిటి పెన్నిధి బండారు శ్రావణ శ్రీ..





**బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 17,మనం న్యూస్** : మండల కేంద్రంలోని చెదుళ్ల గ్రామ మాజీ సర్పంచ్ గుర్రప్ప భార్య ఆరోగ్యం బాగాలేక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన శ్రావణ శ్రీ, అంతేకాకుండా మానవతా దృక్పథంతో భద్రంపల్లి గ్రామ టిడిపి కార్యకర్త కొండమీద రాయుడు రోడ్డు ప్రమాదంలో గాయపడి అనంతపురంలోని హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లి వారిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు, అంతేకాకుండా బుక్కరాయసముద్రం గ్రామంలోని వేణు రోడ్డు ప్రమాదంలో గాయపడి అనంతపురంలోని హాస్పిటల్లో చికిత్స తీసుకుంటుండగా వారి దగ్గరికి వెళ్లి పరామర్శించి వారి బాగోగులు అడిగి తెలుసుకుని ఏవైనా అవసరం ఉంటే తనలో సంప్రదించిందని వారికి ధైర్యం చెప్పి మానవత్వం చాటుకున్న బండారు శ్రావణ శ్రీ, అనంతరం వారి బంధు మిత్రులు శ్రావణి శ్రీ గురించి మాట్లాడుతూ మంచితనంతో ప్రతి ఒక్కరిని తన బంధువుల భావించి వారి కష్టనష్టాల్లో బండారు శ్రావణి శ్రీ పాల్గొంటున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు, అంతేకాకుండా ఇలాంటి మానవతా దృక్పథంతో ఎవరో తెలియని వ్యక్తులకు మనస్ఫూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్న ఇటువంటి వారు రాజకీయాల్లో దినదిన అభివృద్ధి చెందే ప్రజల సంక్షేమం కోసం పాటుపడితే ప్రజల కష్టాలు కాస్తయినా తీరుతాయని ఈ సందర్భంగా వారు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఆమెతో కలిసి కొంతమంది టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## యువశక్తి సమాజ నిర్మాణానికి దోహదపడాలి.



**బళ్లారి, ఫిబ్రవరి 17,మనం ప్రతినిధి :**

నవ సమాజ నిర్మాణం కోసం యువ శక్తి వినియోగం కావాలని, బళ్లారి జిల్లా ఎస్పీ రంజిత్ కుమార్ బండారు పేర్కొన్నారు. నగరంలోని సరళా దేవి సతీష్ చంద్ర అగర్వాల్ పి యు కళాశాలలో పూర్వ విద్యార్థుల నేతృత్వంలో ఏర్పాటైన అజ్ఞాన సించన సంఘన్ని ప్రారంభించి మాట్లాడారు. విశ్వవిద్యాలయాలు, ఐఐటి సంస్థలకు మంచి పేరు రావడానికి పూర్వ విద్యార్థుల సహకారం అవసరమన్నారు. అదేవిధంగా రాజకీయ, పోలీస్, న్యాయశాఖ, పత్రికా రంగాలలో సేవలందిస్తున్న కళాశాల పూర్వ విద్యార్థులు, ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల క్షేమాభివృద్ధికి శ్రమించాలన్నారు. నూతన సంఘం గౌరవ అధ్యక్షుడు కళాశాల ప్రిన్సిపల్, మంజునాథ్ రెడ్డి మాట్లాడుతూ 1985లో ఈ కాలేజీలో కేవలం 45 మంది విద్యార్థులతో ప్రారంభమైనట్టు, అంచలంచలుగా నేడు కళాశాలలో 4 వేలకు పైగా విద్యార్థులు చదువును అభ్యసిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సంఘం అధ్యక్షుడు, వెంకటేష్ హెగిడే మాట్లాడుతూ తమ సంఘం ద్వారా విద్యార్థుల ఎదుగుదలకు అవసరమయ్యే పలు కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షురాలు శోభకాళింగా పూర్వ విద్యార్థులు, విలేకరి ఎన్ వీరభద్ర గౌడ, పోలీసు శాఖలో పనిచేస్తున్న దినకర్, ఉపన్యాసకుడు, కే గంగాధర్, క్రికెటర్ తిప్పే స్వామి లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపన్యాసాలు డాక్టర్ శైలజ, గురు బసప్ప, గాజుల ఆనంద్ కుమార్ 60 హనుమంత రెడ్డి అరుణాచలం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# జన విరోధి బడ్జెట్.



**బళ్లారి, ఫిబ్రవరి 17, మనం ప్రతినిధి :**

రాష్ట్ర ముఖ్యమంత్రి, బసవరాజ్ బొమ్మాయ్, శుక్రవారం శాసనసభలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్, జన విరోధి బడ్జెట్ గా, కాంగ్రెస్ నాయకుడు, సిటీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆకాంక్షి, సునీల్ రావూర్ పేర్కొన్నారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో బడ్జెట్ నివేదిక సమర్పణ అనంతరం తన అభిప్రాయాన్ని మీడియాకు తెలుపుతూ సహకార రంగాలకు, యువ ఓటర్లకు గాలమేసేందుకోసం ముఖ్యమంత్రి శత ప్రయత్నాలు చేశారని, ప్రభుత్వ ఉద్యోగులకు వేతన సవరణలపై కానీ, వారు ముఖ్యమంత్రి కి అందించిన విన్నపాలకు కానీ ఎలాంటి సముచిత స్థానం బడ్జెట్లో కల్పించలేదన్నారు. కొన్ని వర్గాల ఓటర్లను ఆకట్టుకునేందుకు, కొత్తిమీరకు నిధులు కేటాయించారు అన్నారు. సంక్షేమ పథకాలే కానీ అభివృద్ధి పథకాలపై ముఖ్యమంత్రి దృష్టి సారించలేదని ఈ బడ్జెట్ ద్వారా స్పష్టమవుతుందన్నారు. మొత్తానికి ఈ బడ్జెట్ లో ఎలాంటి పసలేదని, కేవలం ఎన్నికల బడ్జెట్ గా సునీల్ రావూర్ పేర్కొన్నారు.

# సూరన్న కార్యాలయంలో ప్రతిరోజు అన్నదానం!



ధర్మవరం. ఫిబ్రవరి 17 మనం న్యూస్ :

మాజీ ఎమ్మెల్యే, బిజెపి నేత గోనుగుంట్ల సూర్యనారాయణ క్యాంపు కార్యాలయంలో ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం గోనుగుంట్ల సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పట్టణ శివార్లలోని తన వ్యక్తిగత కార్యాలయంలో ప్రతిరోజు ప్రజలకు ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. చుట్టుప్రక్కల గ్రామీణ ప్రాంతాలనుండి పట్టణానికి వచ్చే వారు, పట్టణంలోని పేదలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చునన్నారురెండేళ్ల క్రితం దేశవ్యాప్తంగా కరోనా సంభవించి పేదల బ్రతుకులు దుర్భరం అయ్యాయన్నారు.వివిధ పనుల నిమిత్తం పట్టణానికి విచ్చేయువారు ఆర్థిక ఇబ్బందుల కారణంగా హెూటళ్లకు వెళ్లలేక పస్తులుంటున్నారన్నారు.ప్రజల ఇబ్బందులు గమనించి తాను తన క్యాంపు కార్యాలయంలో పేదలకు ప్రతిరోజు భోజన వసతి కల్పించడానికి నిర్ణయించానన్నారు.ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి నుండి సాయంకాలం 4 గంటల వరకూ ఉచిత భోజనం అందించడం జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని అయన కోరారు.అనంతరం అయన బిజెపి కార్యకర్తల సమావేశంలో పాల్గొని ధర్మవరం నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలపై చర్చించారు.వివిధ గ్రామాల్లో అర్హులైన వారి పింఛన్లు తొలగించిన ప్రక్రియను వరదాపురం సూరి దృష్టికి కార్యకర్తలు తీసుకు వచ్చారు. స్పందించిన వరదాపురం సూరి తొలగించిన ఫించన్లపై తాను కోర్టును ఆశ్రయించి తద్వారా పునరుద్దరణ చేయిస్తానన్నారు. తొలగించబడిన పింఛన్లకు సంబందించిన ఆధారాలు సేకరించి తన కార్యాలయ సిబ్బందికి అందజేయాలని అయన కార్యకర్తలకు సూచించారు. బత్తలపల్లి మండలంలోని పలు గ్రామాలలో గత మూడు సంవత్సరాలుగా వైస్సార్సీపీ నేతల ప్రోద్భలంతో అర్హులైన వారి పింఛన్లు తొలగించడంతో న్యాయవ్యవస్థ ద్వారా గత వారంలో అర్హులకు న్యాయం చేసామన్నారు.కార్యక్రమంలో నియోజకవర్గం బిజెపి కన్వీనర్ సుదర్శన రెడ్డి, నాయకులు గొట్లూరు చంద్ర, డిష్ రాజు, అరవిందరెడ్డి, తుంపర్తి పరమేష్ , నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.



## నారాయణపురం గ్రామ డ్రైనేజీ కాలువను ఆకస్మిక తనిఖీ చేసిన కుడేరు ఎంపీపీ నారాయణ రెడ్డి

కూడేరు, ఫిబ్రవరి 17, మనం న్యూస్:

మండల పరిధిలోని నారాయణపురం గ్రామపంచాయతీలోని సిసి డ్రైనేజ్ కాలువ అధ్వానంగా తయారయ్యింది.అని గ్రామస్థులు నుండి ఫిర్యాదు అందడంతో ఈరోజు కుడేరు ఎంపీపీ నారాయణ రెడ్డి డ్రైనేజీ కాలువను తనిఖీ చేశారు.ఇందులో భాగంగా డ్రైనేజీ కాలువ పూర్తిగా దెబ్బతిని ఇనుప రాడ్లు బయటికి వచ్చాయి. డ్రైనేజీలు పరిశీలించి పనులను యుద్ధ ప్రాతిపదికను ప్రారంభించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంజునాథ్ రెడ్డి, నాగిరెడ్డి హనుమంత్ రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాన కార్యక్రమానికి 20వేల రూపాయలు అందజేసిన

తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు

సింగనమల, ఫిబ్రవరి 17, మనం న్యూస్:

గ్రామంలో చిన్నకాల వీధి లోని (భవాని శంకరుడు) శివాలయం నందు మహాశివరాత్రి సందర్భంగా సింగనమల శివాలయంలో అన్నదాన కార్యక్రమానికి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు 20వేల రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. సందర్భంగా దండు శ్రీనివాసులు మాట్లాడుతూ... సింగనమల మండల ప్రజలకు ఆ పరమశివుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుల్లాయప్ప, యం.ఆదినారాయణ, బీసీ సెల్ అధికార ప్రతినిధి బండి పరుశురాం, బీసీ సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, కాయల సురేష్ యాదవ్, నార్పల మండల నాయకులు, రంగాపురం శ్రీరాములు, శివరామకృష్ణ, తిప్పన్న, శింగనమల గ్రామ కమిటీ అధ్యక్షుడు బండి వెంకటనారాయణ, ముంతావెంకటేష్,గడ్డం నారాయణ, రాజుబాబు, జడేజా, శంకర్ నారాయణ, ఐటిడిపి చాంపియన్ ముని, కాయల బాలక్రిష్ణ , మెండెంశివ, బాబావలి, సర్పయాజ్,తదితరులు పాల్గొన్నారు

## శ్రీ శ్రీ శ్రీధోనరామేశ్వర స్వామి శివరాత్రి మహోత్సవమునకు భక్తాదులు హాజరుకండి




సింగనమల, ఫిబ్రవరి 17, మనం న్యూస్:

మండలం పరిధిలోని చిన్నజలాలపురంగ్రామంలోని ఈ దేవాలయము దండకారుణ్య అడవిలో వెలసినది దండ కారుడు అనే రాజు ఈ ప్రాంతాన్ని పాలించడం వలన దీన్ని దండ రామేశ్వరం అని పిలిచేవారు ఈ కొండపై రాతిలో నీరు ఎల్లప్పుడూ ఉంటాయి రాతిలో నీరు ఉండడానికి దోన అంటారు ఈ ప్రాచుర్యత వలన దీనిని దోన రామేశ్వరం అంటారు త్రేతా యుగంలో శ్రీరాముడు ఈ లింగాన్ని ప్రతిష్టించడం వలన ఈ క్షేత్రాన్ని రామేశ్వరం అంటారు ఈ కొండపైన కళ్యాణ మండపము కూడా ఉన్నది ఈ దేవాలయము గర్భగుడికి చుట్టూ రాతి కట్టడంలో ద్వాదశ లింగాల చరిత్రను శిల్పకలతో చూడవచ్చు ప్రతి శివరాత్రి ఉత్సవాలు జరుగుతాయి శ్రీ శ్రీ శ్రీ దోన రామేశ్వర స్వామి మహాశివరాత్రి వేడుకలు శనివారం ఉదయం నుండి ఆదివారం తెల్లవారుజాము వరకు ప్రత్యేక పూజలు జరుపబడునని కావున సింగనమల మండల ప్రజలు మరియు అనంతపురం జిల్లా భక్తాదులు హాజరై మహాశివరాత్రి కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని ఆలయ అర్చకులు సుబ్బరంగాయ్య స్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ముల్లంగి భాస్కర్



బొమ్మనహాల్, ఫిబ్రవరి 17, మనం న్యూస్:

మండల పరిధిలోని రంగాపురం క్యాంప్ లో నూతనవధూ వరులు తిప్పేష్ వెడ్స్ నవ్య వివాహ రెసెప్షన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పరహాల్ గ్రామ సర్పంచ్ ముల్లంగి భాస్కర్ హాజరై నూతన వధూవరులను నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో అష్టఐశ్వర్యాలతో తులాతూగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వరుడు మామ లింగన్న, నూతన వధూవరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన.

: ముంటిమాడుగు కేశవరెడ్డి



గార్లదిన్నె, ఫిబ్రవరి 17, మనం న్యూస్:

మండలం పర్దిలోనీ బుదేడు గ్రామంలో నివాసంఉంటున్న ' జర్నీ ఈశ్వరప్ప కూతురు ముత్యాలమ్మ వివాహంకు 10000వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన నిరుపేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి మన శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమాడుగు కేశవరెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరం వారి వైవాహిక జీవితం ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండాలని తెలియజేశారు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## డైరీలను ఆవిష్కరించిన ఎంపీడీవో నిర్మలకుమారి

సింగనమల, ఫిబ్రవరి 17, మనం న్యూస్:

మండలం సంక్షేమ మరియు విద్యాసహాయకుల డైరీలను మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో నిర్మల కుమారి మరియుఅడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాసులు చేతులు మీదుగా నూతన %WEA – డైరీలను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలొ మండలంలోని సంక్షేమ వెల్ఫేర్ అసిస్టెంట్ శివ, నరేంద్ర విద్యాసహాయకులు అందరు పాల్గొన్నారు.



## ఆర్జేడి ప్రతాప్ రెడ్డి వైసీపీ లోపాయికారి.

# ఎన్నికల కమిషన్ ఆర్జేడీ పై చర్యలు తీసుకోవాలి.




### ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి.

**అనంతపురం.ఫిబ్రవరి 17. మనం న్యూస్**

ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఆర్జేడీ ప్రతాప్ రెడ్డి తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని బరితెగించి వైసీపీ అభ్యర్థులకు సానుకూలంగా ప్రచారం చేస్తున్నాడని తక్షణం ఎన్నికల కమిషన్ స్పందించి ఆర్జేడీ పై చర్యలు తీసుకోవాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఎఐటియుసి ప్రధాన కార్యాలయంలో పలువురు నాయకులతో కలసి ఆయన శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి అధికార దుర్వినియోగానికి పాల్పడిన విద్యాశాఖ ఆర్జేడీ ప్రతాప్ రెడ్డి తీరును పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు.ఓ స్వచ్ఛంద సంస్థకు చెందిన కార్యాలయంలో ఉపాధ్యాయులు, హెడ్ మాస్టర్లతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసుకుని అర్ధరాత్రి మందు విందులతో జెల్సా చేస్తూ విద్యార్థి, యువజన సంఘాల నాయకులకు అడ్డంగా దొరికిపోయాడని అయన విమర్శించారు. ఇదేమిటని ప్రశ్నించిన నాయకులను పోలీసులతో అరెస్ట్ చేయించడం దుర్మార్గమైన చర్య అని అయన మండిపడ్డారు.అధికారిక సమావేశం సాయంత్రం 4 నుండి 5 గంటల లోపు ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించాల్సి ఉండగా ఓ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో అర్ధరాత్రి జరపడం అనేక అనుమానాలకు తావిస్తోందని అయన ఏకరువు పెట్టారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిని గెలిపించెందుకు ఆర్జేడీ ప్రతాప్ రెడ్డి ఉపాధ్యాయులను మందు పార్టీలతో ప్రలోభాలకు గురిచేస్తున్నాడని అయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జేడీ ప్రతాప్ రెడ్డి అధికారియా లేక వైసీపీ నాయకుడా అంటూ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఇలాంటి అవినీతి అధికారిపై రాష్ట్ర ప్రభుత్వం బేషరతుగా చర్యలు తీసుకుని విద్యాశాఖ అధికారులపట్ల ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని నిలబెట్టాలన్నారు.

విద్యాశాఖలో బాధ్యతగా వ్యవహరించాల్సిన ఆర్జేడీ ప్రతాప్ రెడ్డి ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించి ఫక్తు రాజకీయ నాయకునిగా అవతారమెత్తాడని ఘాటుగా వ్యాఖ్యానించారు. క్రింది స్థాయి అధికారులను ఉపాధ్యాయులను అర్ధరాత్రి ప్రైవేట్ కార్యాలయానికి పిలిపించుకుని విందు రాజకీయాలు చేయడంపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపించాలన్నారు. ప్రజాస్వామ్యానికి భంగం కలిగించే ఆర్జేడీ ప్రతాప్ రెడ్డి అర్ధరాత్రి మందుపార్టీ పై ఎన్నికల కమిషన్ స్పందించాలని అతన్ని విధులనుండి తొలగించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ ఆర్జేడీ ప్రతాప్ రెడ్డి సతీమణి కల్పలతా రెడ్డి వైసిపి కి చెందిన ఎమ్మెల్సీ కావడంతో ఆయన ఆ పార్టీకి మేలు చేకూర్చే ప్రయత్నం చేస్తున్నాడని తూర్పారబట్టారు. ఆర్జేడీ ప్రతాప్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థికి ప్రచారం చేయాలనుకుంటే తన ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రచారం చేసుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్,ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు గోవింద్, రాజు,నగర ఉప ప్రధాన కార్యదర్శి రమేష్ లు పాల్గొన్నారు.

## నేటినుంచి హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**అమరాపురం,ఫిబ్రవరి 17,మనంన్యూస్:**



నేడు శనివారం నుంచి అమరాపురం మండలంలోని ప్రసిద్ధి గాంచిన శైవక్షేత్రమైన హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం 18న శనివారం మహాశివరాత్రి,19న ఆదివారం భానుపల్లకి ఉత్సవం, 20న సోమవారం అగ్నిగుండ మహోత్సవం, 21న మంగళవారం సిడిమాను ఉత్సవం,22న బుధవారం స్వామి వారి చిన్న రథోత్సవం, 23న గురువారం స్వామి వారి బ్రహ్మ రథోత్సవం,24న శుక్రవారం వసంతోత్సవం,25న శనివారం శయనోత్సవం కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తారు.స్వామి వారి బ్రహ్మోత్సవాలలో పాల్గొనే భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు దేవాలయం ఇఓ నాగేంద్రప్రసాద్ రావు,ఆలయకమిటి చైర్మన్ మంజునాథ్, స్థానిక సర్పంచ్ తిప్పేస్వామిలు తెలిపారు.స్వామివారి జాతరలో ఎలాంటి అవాంఛనియ సంఘటనలకు చోటులేకుండా నడకశిర సిఐ ఎం.సురేష్ బాబు ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఐ వెంకటేశ్వరులు, నియోజకవర్గంలోని ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్కానిస్టేబుళ్ళు, మహిళా పోలీసులు,స్పెషల్ పార్టీ పోలీసు,పోలీసు కానిస్టేబుళ్ళు,హోం గార్డులు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సిఐ సురేష్ బాబు తెలిపారు.భక్తుల సౌకర్యార్థం ఏపిఎస్ ఆర్టీసీ మడకశిర డిపో, హిందూపురం, కళ్యాణదుర్గం, అనంతపురం, తదితర డిపోలనుంచి ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు డిపో మేనేజర్ తెలిపాడు. వారం రోజులుగా జరిగే స్వామి వారి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాల్సిందిగా ఆలయ కమిటీ చైర్మన్, సర్పంచులు కోరారు.

# శివరాత్రి జాగారం ఉపవాసం ఎందుకు చేస్తారో తెలుసా ?



### నేడే మహాశివరాత్రి పర్వదినం

**మడకశిర, ఫిబ్రవరి 17, మనం న్యూస్:**

మహా శివరాత్రి పర్వదినాన ప్రముఖ శైవ క్షేత్రాలన్నీ శివ నామ స్మరనతో మారుమోగిపోతున్నాయి. శివారాధనలో లింగరూపంలో పూజిస్తారు. ప్రతి లింగంలోనూ శివుని జ్యోతి స్వరూపం వెలుగుతుందని నమ్మకం. వీటిలో ద్వాదశ జ్యోతిర్లింగాలు ప్రధానమైనవి. మహాశివరాత్రి పర్వదినాన శివాలయాల్లో భక్తుల రద్దీ కనిపిస్తుంది. అభిషేకాలు , పూజలతో పరమశివుని ఆరాధిస్తారు. దేశంలోని ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఈ విశిష్ట దినాన రోజంతా ప్రత్యేక పూజలు జరుపుతారు. రాత్రి కూడా దేవాలయాలు తెరిచే ఉంటాయి. పూజలు, భజనలతో శివనామం మారుమోగు తుంటుంది. ఈ పర్వదినాన లింగాష్టకం, శివ పంచాక్షరి జపిస్తారు. దీపారాధన చేసి, భక్తిప్రపత్తులతో రుద్రాభిషేకం చేస్తారు. శివపార్వతుల కల్యాణం చేస్తారు. రోజంతా పరమేశ్వరుని ప్రార్థనలతో , చింతనలో గడిపి , రాత్రి జాగారం చేస్తారు. శివరాత్రి పర్వదినానికి ఉపవాసం, జాగారం ముఖ్యం. అసలు శివరాత్రి విశిష్టత ఏమిటి ? ఆ రోజు ఉపవాసం ఎందుకుంటారు ? జాగారం ఎందుకు చేస్తారు ? జాగారం ఎవరు ఎప్పుడు ప్రారంభించారు ? అంటే దానికి ఒక కథ ఉంది. అమృతం కోసం దేవదానవులు క్షీరసాగర మథనం చేశారు. అప్పుడు అమృతం కంటే ముందు హాలాహలం పుట్టింది. హాలాహలాన్ని అలాగే విడిచిపెట్టేస్తే అది ముల్లోకాలనూ దహించేసే ప్రమాదం ఉండటంతో దేవదానవులందరూ భయాందోళన చెందారు. హాలాహలం బారి నుంచి లోకాలను రక్షించాలంటూ మహాదేవుడైన శంకరుడిని శరణు వేడారు. లోక రక్షణ కోసం ఆ గరళాన్ని తానే మింగి , గొంతులో బంధించి అలా గరళకంఠుడయ్యాడు. హాలాహల ప్రభావానికి శివుడి కంఠం కమిలి , నీలంగా మారడంతో నీలకంఠుడిగా పేరుపొందాడు. గరళాన్ని గొంతులో బంధించడం వల్ల అది శివునిలో విపరీతమైన తాపాన్ని పుట్టించసాగింది. ఆ తాపాన్ని తగ్గించుకోవడానికి క్షీరసాగర మథనంలో పుట్టిన చంద్రుడిని తలపై ఉంచుకున్నాడు. నిరంతర తాపోపశమనం కోసం గంగను కూడా నెత్తిన పెట్టుకున్నాడు. అయినా శివుడిని హాలాహల తాపం ఇబ్బంది పెడుతూనే ఉంటుందట. అందుకే భక్తులు నిత్యం శివలింగానికి అభిషేకం చేస్తూ ఉంటారు. హాలాహలం మింగినప్పుడు దాని ప్రభావానికి శివుడు మూర్ఛిల్లాడట. ఆందోళన చెందిన దేవతలు శివుడికి మెలకువ వచ్చేంత వరకు జాగారం చేశారట. అందుకే ఏటా మాఘ బహుళ చతుర్దశి నాడు వచ్చే మహాశివరాత్రి రోజున భక్తులు ఉపవాసం చేసి , జాగారం ఉంటారు. జాగారం ఉన్న సమయంలో శివనామ సంకీర్తనతోనూ , జప ధ్యానాలతోనూ కాలక్షేపం చేస్తారు. ఇదంతా మహాశివరాత్రి పర్వదినానికి గల పౌరాణిక నేపథ్యం. నిజానికి శివారాధన పురాణాలకు ముందు నుంచే ఉనికిలో ఉంది.

**సమాచార సేకరణ: కె.సిద్దేశ్ కుమార్ సీనియర్ జర్నలిస్టు.**

### హేమావతి శ్రీ సిద్దేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు

# గట్టి పోలీసు బందోబస్తు

### - సీఐ సురేష్ బాబు

**మడకశిర,ఫిబ్రవరి 17,మనంన్యూస్:**



అమరాపురం మండలంలోని ప్రసిద్ధిగాంచిన శైవక్షేత్రమైన హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గట్టి పోలీసు బందో బస్తు ఏర్పాటుకు చర్యలు తీసుకు న్నట్లు మడకశిర సిఐ ఎం.సురేష్ బాబు తెలిపారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హేమావతిలో వారం రోజులుగా వైభవంగా జరిగే శ్రీ సిద్దేశ్వర స్వామివారి జాతరమహోత్సవంను జయప్రదం చేసేందుకు భక్తులు అన్నివిధాలుగా సహకరించాల్సిందిగా ఆయన కోరారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా ఎస్ఐలు, ఏఎస్ఐలు,హెడ్ కానిస్టేబుళ్ళు,స్పెషల్ పార్టీ పోలీసులు, మహిళా పోలీసులు, పోలీసు కానిస్టేబుళ్ళతో గట్టి బందోబస్తు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనుమానాలు ఉన్నచోట ముందు జాగ్రత్తలో భాగంగా ప్రత్యేక పోలీసు నిఘా ఉంచినట్లు సిఐ వివరించారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి రాంగోపాల్ రెడ్డి అక్రమ అరెస్ట్ దారుణం

### - బిసి సాధికారత కన్వీనర్ పాండురంగప్ప

**మడకశిర,ఫిబ్రవరి 17,మనంన్యూస్:**



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని పోలీసులు అక్రమంగా,అన్యాయంగా అరెస్టు చేయడం అతిదారుణమాని రాష్ట్ర బిసి సాధికారత వక్కలిగా కన్వీనర్ విఎం పాండురంగప్ప తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా శాంతియుతంగా, ఎన్నికల నియమాలకు అనుగుణంగా రాంగోపాల్ రెడ్డి కడపలో తన ప్రచారం చేస్తుంటే ఎలాంటి ముందస్తు హెచ్చరికలు లేకుండానే పోలీసులు అరెస్ట్ చేయడం సమంజసమేనా అంటూ ఘాటుగా ప్రశ్నించారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి భయంతోనే వైసిపి ఇలా టిడిపి అభ్యర్థులను అక్రమ అరెస్టులు చేయిస్తున్నాదని ఆయన తీవ్ర నిరసన వ్యక్తం చేసారు.ఏదిఏమైనను ఇలా అక్రమ అరెస్టులు,తప్పుడు కేసులు బనాఇంచడం టిడిపి గెలుపును అడ్డుకోలేవని పాండు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రవిభూషణ్, యువనాయకుడు నవీన్ కుమార్,సింగల్విండో మాజీ డైరెక్టర్ రామన్న,మాజీ సర్పంచ్ సన్నమారే గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

### ఎస్ఐ సత్యనారాయణ.



**కూడేరు ఫిబ్రవరి 17 ( మనం న్యూస్)** స్థానిక మండల కేంద్రంలోని శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆలయం నందుమహా శివరాత్రిజాగరణ, తదితర వేడుకలుకుజరిగే కార్యక్రమాలకు దేవాలయావద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై సత్యనారాయణ విలేకరులకు తెలియజేశారు. కూడేరు మండల వ్యాప్తంగా కాక భక్తులు అనంత పురం జిల్లా నుండి సత్యసాయి జిల్లా నుండి ఇతర రాష్ట్రాల నుండి కర్ణాటక తెలంగాణ భక్తులు భారీగా తరలివస్తారని తెలుసుకొని పటిష్టమైన గట్టిపోలీస్ బందోబస్తు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఏర్పాట్లు చేసినట్లు ఆయన అన్నారు.జాగరణ, శివ పార్వతుల కళ్యాణం, తదితర వేడుకల నేపథ్యంలో మహా శివరాత్రి ఉత్సవాలు జరిగే దేవాలయాలు, ప్రదేశాల వద్ద పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లు అన్నారు

# ఎన్నికల నియమావళి పర్యవేక్షణకు ప్రత్యేక టీములు.

- ఎంపీడీవో నేతృత్వంలో మండలానికో పర్యవేక్షణ టీమ్ ఏర్పాటు.
- 39 టీములు, 8 ఫ్లయింగ్ స్క్వాడ్లు.
- జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) కేతన్ గార్గ్.



అనంతపురము. ఫిబ్రవరి 17 మనం న్యూస్ ప్రతినిధి.

జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలు కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ కేతన్ గార్గ్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 09న ఎన్నికల షెడ్యూల్ విడుదల అయ్యిందన్నారు. అప్పటి నుంచీ ఎన్నికల కోడ్ అమలులో ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలును పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా టీమ్ లు ఏర్పాటు చేశామన్నారు. ఎంపీడీవోల నేతృత్వంలో మండలానికొక టీమ్ ఏర్పాటు చేశామన్నారు. మునిసిపాలిటీలతో కలుపుకుని జిల్లాలో మొత్తం 39 టీములు నిరంతరం కోడ్ అమలును పర్యవేక్షిస్తున్నాయన్నారు. ఇవిగాక అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున మొత్తం 8 ఫ్లయింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేసామన్నారు. ప్రశాంతంగా కొనసాగుతున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతోందని ఇంచార్జ్ కలెక్టర్ కేతన్ గార్గ్ తెలిపారు. ఇప్పటి వరకూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు రెండు నామినేషన్లు, పట్టభద్రుల ఎమ్మెల్సీకి 6 నామినేషన్లు అందాయన్నారు. జిల్లాలో పట్టభద్రుల ఎన్నికకు 84 కేంద్రాలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు 33 కేంద్రాలు, స్థానిక సంస్థల ఎన్నికకు 3 కేంద్రాలు ఎంపిక చేశామన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థులు ఎన్నికల నియమావళి ప్రకారం నడుచుకోవాలన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక విధానంలో జరిగే ఎన్నికలలో ఓటు వేసే విషయంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో అభ్యర్థుల ఖర్చుకు పరిమితి లేదని, అయితే ప్రతి అభ్యర్థి ప్రత్యేక బ్యాంకు ఖాతా తెరవాల్సి ఉంటుందన్నారు. అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు మాట్లాడుతూ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుగుతాయని ఆశిస్తున్నామన్నారు. అయినప్పటికీ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో డీఆర్వో గాయత్రీ దేవి, డీఎస్పీ ప్రసాద్ రెడ్డి, సీఐ రవిశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రి తాత పక్కీరప్ప 22వ రథోత్సవం

పామిడి ఫిబ్రవరి 17 మనం న్యూస్

స్థానిక మండల పరిధిలోని వంక రాజు కాల్వ గ్రామంలోని పెన్నప్ప గుడి దగ్గర వెలసిన ఎర్రితాత 22వ రతోత్సవం సందర్భంగా వృషభాలా రాతి దూలం పోటీలు నిర్వహించారు ఇందుకు ముఖ్య అతిథులుగా మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పెమ్మక చెన్నకేశవ రెడ్డి మరియు.పామిడి ఎస్ ఐ చాంద్ బాషా .ముఖ్య అతిథులుగా హాజరయ్యారు విరు ఇరువురు కలిసి వృషాబాలకు పూజచేసి లాగుడు పోటీలు ప్రారంభించారు ఎస్ ఐ చాంద్ బాషా మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా మంచికి వస్తాము అంతేకాని అసాంఘిక కార్యకలాపాలకు పలుపడకుండా నడుచు కొనవలెను సూచించారు. ఈకార్యక్రమానికి వైఎస్సార్సీపీ నాయకులు యూత్ ప్రధాన కార్యదర్శి సూరి ఈశ్వర్రెడ్డి సర్పంచులు. రాము నరసింహ పరమేశ్వర్. మరియు కార్యకర్తలు హుస్సేన్ మల్లేష్ హాజరయ్యారు.



## కొత్త గేరి గ్రామంలో రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమం

రామగిరి ఫిబ్రవరి 18 మనం న్యూస్ :

రామగిరి మండలం నసనకోట పంచాయతీ కొత్తగేరి గ్రామంలో గత ప్రభుత్వంలో సిమెంటు రోడ్లు వాటర్ ప్లాంట్ బస్టాండ్ ఆధునికరణ ప్రధానమైన రోడ్లు వేయడం జరిగినది ప్రస్తుత ప్రభుత్వంలో త్రాగునీటి వైపులు ధ్వంసమైన బస్టాండు సమీపాన గ్రామంలో కొన్నిచోట్ల పైపులైన్లు పగిలిపోయి సంవత్సరం అయినా ఇంతవరకు వీటిని పట్టించుకున్న పాపాన పోలేదు ఈ గ్రామంలో 24 ఇల్లు ఆర్డిటి సహకారంతో కడుతుంటే ఇసుక కొరత గత ప్రభుత్వంలో ఒక ట్రాక్టర్ ఇసుక 1100 ప్రస్తుత ప్రభుత్వంలో 4,500 రూపాయలు ఇదేం కర్మ రా మన కొత్తగేరికి నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, తదితర విషయంపై మండల తెలుగు యువత అధ్యక్షులు ఎల్ శ్రీధర్ నాయుడు యూనిట్ ఇంచార్జ్ డి.పోతన్న బూత్ కన్వీనర్ ఎల్.శివానంద ఆధ్వర్యంలో జరిగినది ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి లింగమయ్య మల్లరాయుడు ముత్యాలంపల్లి నాయకులు సురేష్ కాంత స్వామి డి.ముత్యాలు పోతన్న ఓబుళపతి కటిక మల్లన్న స్థానిక నాయకులు రమణయ్య, నల్లప్ప, ఎన్ ముత్యాలు, చెరుకూరి రవి, కొడిదల సుబ్బారావు, శంకర జైచంద్ర, అదెప్ప, పి.మురళి తదితరులు

## ఎస్.ఐ ఉద్యోగాల ప్రిలిమినరీ వ్రాత పరీక్షలకు భద్రతా ఏర్పాట్లు.

### జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి.

అనంతపురం. ఫిబ్రవరి 17 మనం న్యూస్

అనంతపురం, పరిసర ప్రాంతాలలో ఈ నెల 19 న నిర్వహించనున్న ఎస్.ఐ ఉద్యోగాల ప్రిలిమినరీ వ్రాత పరీక్షకు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేశామని జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి తెలిపారు. పోలీసులు, జెఎన్టీయు అధికారులతో కలిసి ఆయన శుక్రవారం స్థానిక జె. ఎన్. టి.యు. పరీక్షా కేంద్రం, స్ట్రాంగు రూంలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్. పి.పక్కీరప్ప కాగినెల్లి మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు... మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5:30 వరకు పరీక్షలు జరుగనున్నాయన్నారు. అనంతపురం నగరం, పరిసర ప్రాంతాలలో 20 పరీక్షా కేంద్రాలలో మొత్తం 13,423 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. ఐదు రూట్లుగా విభజించి బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఒక్కో రూటుకు ఒక్కో డీఎస్పీ ఇన్చార్జిగా వ్యవహరిస్తారన్నారు. పరీక్షా కేంద్రం వద్ద సి.ఐ లేదా ఎస్సై బందోబస్తును పర్యవేక్షిస్తారన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్ తో పాటు ఏదేని గుర్తింపు కార్డు తీసుకురావాలన్నారు. పరీక్షా కేంద్రానికి గంట ముందే అభ్యర్థులు హాజరు కావాలన్నారు. ఒక్క నిముషం ఆలస్యమైనా అనుమతిం చేది లేదన్నారు.



మొబైల్స్,ఇతర డిజిటల్ పరికరాలు తీసుకురాకూడదన్నారు. మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్.పి. హెచ్చరించారు. ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉంటుందన్నారు. పరీక్షలు సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీలు ఇ.నాగేంద్రుడు, ఏ.హనుమంతు, అనంతపురం డీఎస్పీ జి.ప్రసాదరెడ్డి, వన్ టౌన్ సి.ఐ రవిశంకర్ రెడ్డి, జె ఎన్ టి యు అధికారులు పాల్గొన్నారు.

## ఫోక్సో కేసులో ఒకరికి ఐదేళ్ల జైలు శిక్ష.రూ. 2వేల జరిమానా.

### - అభినందించిన జిల్లా ఎస్పీ.

అనంతపురం. ఫిబ్రవరి 17 మనం న్యూస్ :పుట్లూరు పోలీసు స్టేషన్ పరిధిలో ఏడాది క్రితం జరిగిన ఫోక్సో కేసులో ఒకరికి ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 2వేల జరిమాన విధిస్తూ అనంతపురం ఫోక్సో కేసుల స్పెషల్ కోర్టు జడ్జి టి. రాజ్యలక్ష్మి శుక్రవారం తీర్పు వెలువరించారు. ఈ ఘటనపై పుట్లూరు పోలీసు స్టేషన్లో ఈనెల 15న సెక్షన్ 376 511, 452, 506 క్రింద పోక్సో కేసును నమోదు చేశారు. సి.ఐ మల్లికార్జున గుప్తా దర్యాప్తు చేపట్టి ఈ కేసులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. అన్ని కోణాల్లో ఈ కేసును సమగ్రంగా విచారించిన జడ్జి నిందితుడు రాజగోపాల్ రెడ్డికి ఇదేళ్లపాటు జైలుశిక్ష, రూ. 2 వేల జరిమాన విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా దర్యాప్తు అధికారితో పాటు ప్రాసిక్యూషన్ తరుపున వాదించిన స్పెషల్ పిపి విద్యావతి, కోర్టు హెడ్ కానిస్టేబుల్ లక్ష్మయ్యలను జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి అభినందించారు.

## యువళం పాదయాత్ర చూసి వైసిపి నేతల్లో గుబులు

### - టిడిపి మాజీ జడ్పీటీసీ ఎంపీపీలు



మడకశిర,ఫిబ్రవరి 17,మనంన్యూస్:

టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి,మాజీ మంత్రి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజలనుంచి వస్తున్న స్పందనను చూసి వైసిపి నాయకులకు రాత్రిపూట నిద్రపట్టడం లేదని రొళ్ల మాజీ జడ్పీటీసీ,రాష్ట్ర బిసి సాధికారత వక్కలిగా కన్వీనర్ వివిం పాండురంగప్ప,మడకశిర మాజీ ఎంపీపీలు ఆదినారాయణ,అశ్వర్థరామప్ప,మున్సిపల్ మాజీ చైర్మన్ ప్రకాష్ లు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ నాయకులు పోలీసులను అడ్డం పెట్టుకొని యువగళం పాదయాత్రను ఆపాలని ఎన్నో అడ్డంకులు సృష్టిస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వీటిపైన పోరాడడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

రాబోవు రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తథ్యంమన్నారు. అప్పుడు ఎవరెవరైతే పోలీస్ అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులపైన, కార్యకర్తలపైన తప్పుడు కేసులు నమోదుచేసి వేధిస్తున్నారో వారికి తగిన గుణపాఠం చెప్పడం తప్పదన్నారు. 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందన్న అక్కసుతోనే వైసిపి పెద్దలు టిడిపి శ్రేణులపై తప్పుడు కేసులు బనాఇస్తున్నారన్నారు.

పార్టీలకు అతీతంగా పని చేయాల్సిన ప్రభుత్వ అధికారులు వైయస్సార్ పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేసారు. నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను ముందుండి రక్షణ కల్పించాల్సిన పోలీసులే దీన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్నారన్నారు, ఇలాంటి చర్యలు మానుకోవాలని, లేనిపక్షంలోనైతే మీకు సరైన రీతిలో వడ్డీతో పాటు సమాధానం ఇవ్వడం ఖాయమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కరియన్న, శ్రీనివాసులు,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### స్టేట్ లెవెల్ బ్యాడ్మింటన్, చెస్ టోర్నమెంట్‌లో..

# శ్రీ చైతన్య విద్యార్థుల విజయభేరి



**అనంతపురం, ఫిబ్రవరి 17 మనం న్యూస్ :**

స్థానిక కమ్మభవన్ సమీపంలోనీ శ్రీ చైతన్య సీ అండ్ ఎం డేస్కాలర్ క్యాంపస్ కు చెందిన విద్యార్థులు ఈ నెల 16వ తేదీ కడపలో స్టూడెంట్ ఓలంపిక్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన స్టేట్ లెవెల్ టోర్నమెంట్ బాడ్మింటన్ అండర్ 17, అండర్ 14 విభాగాలలో తమ పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచి విజయ దుందుభి మోగించారని ప్రిన్సిపాల్ విశ్వనాథ్ తెలియజేశారు. ఈ సందర్బంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి పాఠశాలల ఏజీఎం సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినదించారు. బాడ్మింటన్ అండర్ 17 విభాగంలో 9వ తరగతికి చెందిన శశివర్ధన్ మొదటి బహుమతి, సాయి హర్షిత్ రెండో బహుమతి, సాయి చరణ్ మూడోవ బహుమతిని సాధించారు. చెస్ అండర్ 14 విభాగంలో 8వ తరగతికి చెందిన సంజయ్ రామస్వామి రెండవ బహుమతిని, కిరిటీ 3వ బహుమతిని సాధించారు. అదేవిధంగా చెస్ అండర్ 17 విభాగంలో 8వ తరగతి చదుతున్న చరణ్ 3వ బహుమతిని కైవసం చేసుకున్నారన్నారు. ఈ విద్యార్థులందరూ మార్చి నెల ఆగ్రాలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని, ఆ పోటీలలో కూడా విజయం సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకోరావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విశ్వనాథ్, కోర్డినేటర్ రాధాకృష్ణ నాయుడు, డీన్ శ్రీనివాస్ రెడ్డి, సిరాజుద్దీన్, పి.ఇ.టీ రవిరాజ్ మరియు సింధు తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సూగేపల్లి లో శివరాత్రికి. ముస్తా బాయిన దేవాలయం

బ్రహ్మసముద్రం ఫిబ్రవరి17(మనం న్యూస్): బ్రహ్మసముద్రం మండల పరిధిలోని సుగేపల్లి గ్రామం నందు శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని చన మల్లేశ్వర స్వామి దేవాలయము నందు సుందరీ కరణ కార్యక్రమాలు చేపట్టారు సుదూర ప్రాంతాల నుండి ఈ దేవాలయమునకు భక్తులు విశేషంగా వచ్చి తమ కోరికలు తీర్చుకొని తీర్థప్రసాదాలు స్వీకరిస్తుంటారు ,ఇచ్చటికి కిలోమీటర్ దూరంలో సమాధుల దగ్గర పంటపాల దగ్గర రాత్రంతా భక్తులు భజన నిర్వహించి స్వామికి విశేష పూజలు నిర్వహించి తన కోరికలను తీర్చుకుంటుంటారు.



## చంద్రబాబును అరెస్టు చేయడం అప్రజాస్వామికం

### - టిడిపి బీసీ సెల్ నగర అధ్యక్షుడు సిమెంట్ పోలన్న

**అనంతపురం, ఫిబ్రవరి 17 మనం న్యూస్ :**

మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడం అప్రజాస్వామికమని టిడిపి బీసీ సెల్ నగర అధ్యక్షులు సిమెంటు పోలన్న విమర్శించారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా.. శుక్రవారం నగరంలో టిడిపి శ్రేణులు నల్ల రిబ్బన్లు కట్టుకుని టార్చిలైట్ల వెలుతురులో నిరసన తెలిపారు. వైసీపీ అరాచకాలు రాష్ట్రంలో మితి మీరుతున్నాయని, ప్రతిపక్షాలను అణచివేయాలని చూస్తు న్నాయన్నారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మారుతి కుమార్ గౌడ్, సరిపూటి రమణ, దలవాయి వెంకటనారాయణ, కుంచపు వెంకటేశులు, డిష్ నాగరాజు, కూచి హరి, ముక్తియార్, గుర్రం నాగభూషణ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# దుర్మార్గపు పాలనకు పరాకాష్ట...

### మహా ప్రస్థాన వాహనాలు ఎక్కడ ముఖ్యమంత్రి...



జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్

**అనంతపురం, ఫిబ్రవరి 17 మనం న్యూస్ :**

దుర్మార్గపు పాలన ఆంధ్రప్రదేశ్లో పరాకాష్టకు చేరింది. అధికారంలోకి రాకముందు కాలికి బలపం కట్టుకొని నాలుగు వేల కిలోమీటర్లు తిరిగిన వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మృతదేహాలను వారి స్వగ్రామాలకు తరలించేందుకు కనీసం మహా ప్రస్థాన వాహనాలను కూడా దుస్థితిలో ఉండడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న ఖర్మ అని జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ మండిపడ్డారు. తిరుపతిలో జరిగిన సంఘటన యావత్ సమాజాన్ని కంటనీరు పెట్టించిందన్నారు.

కుమారుడు మృతదేహాన్ని ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లిన ఆ తండ్రి మనోవేదన చూసిన తర్వాత కూడా ఈ ప్రభుత్వంలో చలనం లేకపోవడం దుర్మార్గమన్నారు. తాజాగా విశాఖ కింగ్ జార్జ్ హాస్పిటల్లో 15 రోజుల ముక్కుపచ్చల ఆరని చిన్నారి మృతిచెందితే కనీసం వారి స్వగ్రామానికి చేర్చేందుకు అంబులెన్స్ సమకూర్చకపోవడం ఈ ప్రభుత్వ అమానవీయతత్వానికి ప్రబల నిదర్శనం అన్నారు. దీని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కూడా ఇదివరకే తీవ్రంగా ఖండించారన్నారు. ఇప్పటికైనా పాలనలో మార్పు రావాలని లేకపోతే ప్రభుత్వ తీరును క్షేత్రస్థాయిలో తూర్పారబడతామని భవాని రవికుమార్ హెచ్చరించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఆరు నామినేషన్లు దాఖలు.

### - ఎన్నికల ఆర్.ఒ.ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ కేతన్ గార్గ్,







**అనంతపురము,ఫిబ్రవరి,17 మనం న్యూస్ ప్రతినిధి :**

కడప- అనంతపురం- కర్నూలు జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలకు శుక్రవారం ఆరు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి,ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ కేతన్ గార్గ్ తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు ఆంధ్రప్రదేశ్ శాసన మండలికి కడప- అనంతపురం- కర్నూలు జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలకు సంబంధించి శుక్రవారం ఆరు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల ఆర్.ఒ., ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ కేతన్ గార్గ్ తెలిపారు.దాఖలైన నామినేషన్లలో కడప- అనంతపురం- కర్నూలు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి గాను ఇండిపెండెంట్ అభ్యర్థులుగా ఐదుగురు నామినేషన్లు దాఖలు చేశారన్నారు. వారిలో టి. మల్లేష్ యాదవ్, వంకిరి రామచంద్రుడు, నాగస్వరం నరసింహం, పట్టు పోగుల పవన్ కుమార్, సల్కాపురం అమృత్ కుమార్ లున్నారన్నారు.అలాగే ఉపాధ్యాయ నియోజకవర్గానికి ఇండిపెండెంట్ అభ్యర్థిగా కత్తి నరసింహారెడ్డి నామినేషన్ దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు.

## ఖాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారికి వెండి మకర తోరణము విరాళము

**కదిరి ఫిబ్రవరి 17మనం న్యూస్:**



ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం శ్రీస్వామి వారి గర్భలాయ ముందుభాగమున సుమారు 50 కెజిల వెండితో తయారిచేసిన మకరతోరణామును బెంగళూరు వాస్తువులైన శ్రీమతి. లక్ష్మీమమ్మ వారి కుమారుడు మంజూనాథ్, కోడలు మహేశ్వరి మరియు కుటుంభ సభ్యులు దేవస్థానము కు ఆలయ కమిటీ చైర్మన్ జెరిపిటి గోపాలకృష్ణ, ఆలయ సహాయ కమిషనర్ గురు ప్రసాద్, ప్రధాన అర్చకులు శ్రీ.ఎ.వి.నరసింహ చార్యులు, శ్రీ.ఎ.డి.పార్థసారథిచార్యులు, సమక్షమున దేవస్థానమునకు కానుకగా సమర్పించరు. దాతలకు స్వామి, అమ్మవారి ఆలయములో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి చిత్ర పటము, శేషవస్త్రము ప్రసాదములు అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ పిఆర్ఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి



**యానిమేటర్ పై డ్వాక్రా మహిళలు పిర్యాదు**

**యానిమేటర్లకు మామూళ్లు చెల్లిస్తే పథకాలలో అవకాశం అంటూ డ్వాక్రా మహిళలు ఆవేదన**

**ప్రోత్సహిస్తున్న వైకెపి ఉన్నతాధికారులు**

శెట్టూరు, ఫిబ్రవరి17(మనంన్యూస్) :

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళలుఆర్థికంగా స్థిరపడాలనిప్రతి పథకంలోనూ ప్రభుత్వం మహిళలకే పెద్దపీట వేసింది అయితే ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ ఆశయాన్ని నీరుగార్చే విదంగా మహిళలను పేదరికంలోనికి నెట్టుతున్నారు అనడంలో ఏమాత్రం సందేహం లేదు అందుకు నిదర్శనమే శెట్టూరుమండలంప్రస్తుతం ఒకగ్రామం మాత్రమే పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు ఆగ్రామం ఏదోకాదు మండల పరిదిలోఉన్న చిన్నంపల్లి గ్రామం గతం లో వెలుగు అధికారి సన్నక్కప్ప (సిసి )మరియు అనిమేటర్ నాగరాజు, ఎర్రప్ప అనే వ్యక్తులు చిన్నంపల్లి లో గల మహిళా సంఘాల సభ్యులకు శ్రీనిధి లోన్ ఇప్పిస్తామని చెప్పి డ్వాక్రా మహిళలదగ్గర నుంచి ముందుగా మీరు డబ్బులు డిపాజిట్ చేయాలి అని చెప్పి 7,500 రూపాయలు కట్టించారు. ఇలా దాదాపుగా ఆరు సంఘాల వాళ్ళు ఒకసారి 6,000 రెండోసారి 7,500 కట్టించుకున్నారు శ్రీనిధి లోన్ కు ఒక్కసారి మాత్రమే డిపాజిట్ చేయాలి.

యానిమేటర్ మరియు సీసీ సన్నక్కప్ప నమ్మ బలికి రెండు సార్లు చెల్లించేలా మెప్పించారు ఇలా మహిళా సంఘ సభ్యులు వద్ద నుండి దాదాపుగా రెండు లక్షల యాభై వేల రూపాయలు కట్టించుకొని సభ్యులను మోసం చేయడం జరిగింది.అంటూ ఏ అధికారి దగ్గరకు వెళ్లిన మాకు న్యాయం జరగలేదంటూ శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు. ఈ విషయం పై ఉన్నతాధికారి ఏపియం కుపలుమార్లు పిర్యాదు చేసిన ఫలితం సూన్యం కావటంతోపోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించక తప్పులేదన్నారు అదేవిధంగా మండలపరిదిలో వివిధ గ్రామాలలో ఉన్నటువంటి యానిమేటర్లు విచ్చలవిడిగా మహిళా సంఘాల సభ్యులను మోసం చేస్తున్నారని. ప్రతి నెలా చందాలు వసూలు చేస్తున్నారని. ఇవ్వకపోతే మీకు ప్రభుత్వం నుంచి వచ్చే ఎటువంటి పథకాలు అందివ్వమని వారిని భయందోళనకు గురి చేస్తున్నారని. పై అధికారులు కూడా యానిమేటర్ల ను ప్రోత్సహిస్తున్నారని మండల ప్రజలు చర్చించు కొంటున్నారనిఇలాగైతే మేము ఆర్థికంగా స్థిరపడాలనే ఆశ కలగానే మిగిలిపోతుందన్నారుఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని కోరారు లేనిపక్షంలో ఐకేపీ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని వివిధ గ్రామాల డ్వాక్రా మహిళలు హెచ్చరించారు.



## జరుట్లరాంపురం రామలింగేశ్వర స్వామి కల్యాణానికి ఆహ్వానం.

ఉరవకొండ ఫిబ్రవరి 17 మనం న్యూస్ :

వజ్రకరూరు మండలము జరుట్ల రాంపురము గ్రామంలోని రామలింగేశ్వరస్వామి దేవాలయములో శివరాత్రి పర్వదినమును పురస్కరించుకొని నిర్వహించే కళ్యాణోత్సవము, రథోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డిని ఆహ్వానించారు. వజ్రకరూరు మండల దేవదాయశాఖ సమూహ దేవాలయాల ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.దేవదాసు, గ్రామ సర్పంచు తిరుపాలు యాదవ్ అహ్వాన పత్రికను అందజేశారు. అలాగే మార్చి 1న ఉరవకొండ గవిమఠం సంస్థానము శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి మహారథోత్సవానికి హాజరు కావాలన్నారు. గవి మఠం దేవాదాయ శాఖా కార్యనిర్వహణాధికారి శ్రీమతి చిట్టెమ్మ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వై శివరామి రెడ్డి ఇద్దరి దేవాదాయ శాఖాధికారులతో చేపడు తోన్న కార్యక్రమ వివరాలను, రథోత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం చేసిన ఏర్పాట్ల గురించి ప్రత్యేకంగా అడిగి వివరాలు తెలుసుకొన్నారు. ఎటువంటి ఇబ్బందులు తెలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలనీ వారికి సూచించారు. ఈ కార్యక్రమములో మాజీ డీసీ ఎం ఎస్ చైర్మన్ సోమర జయచంద్ర నాయుడు,మాజీ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ రమణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యం పై

## పోలీసుల డేగకన్ను

- భారీగా మద్యం ఓకారు స్వాధీనం




శెట్టూరు, ఫిబ్రవరి17(మనంన్యూస్) :

అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యం పై పోలీసులు ఉక్కుపాదం వేశారు శుక్రవారం మండలకేంద్రంలో ఉన్న స్థానిక గొల్లలదొడ్డివద్ద మద్యం తరలిస్తున్న వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు అయితే యస్ఐ.యువరాజ్ కు ఉన్న సమాచారం మేరకు బెలుగుప్ప మండలం గంగవరం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు నింగన్న కుమారుడు రాము మరియు గంగన్న కుమారుడు ఓబులేష్ లు కర్ణాటక రాష్ట్రం నుండి పాతప్పగుడి నుండి1344హై వార్డ్స్ చీర్స్ టెట్రా ప్యాకెట్లను మరియు మారుతి ఇండికా కారునుపోలీసులు స్వాధీనం చేసుకున్నారు పై కనపరచిన వ్యక్తులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు యస్ఐ. యువరాజ్ తెలిపారు ఈ కార్యక్రమంలోహెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు కానిస్టేబుల్ మధు.రాజ్ కుమార్. శ్రీనివాసులు హెూంగార్డు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వినతి

పెనుకొండ మనం న్యూస్ ఫిబ్రవరి 17

పెనుకొండ డివిజన్ పరిధిలోని సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగరాజుకు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లను పేరుకు మాత్రమే పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ లుగా పనిచేస్తున్నామని చాలీచాలని వేతనాలతో ఉదయం పాఠశాల ప్రారంభం నుండి సాయంత్రం పాఠశాల ముగిసే వరకు పనిచేస్తున్నామని మేము ప్రస్తుత పరిస్థితులలో బ్రతకడం కష్టతరం అవుతున్నదని నిత్యవసర ధరలు పెరిగిపోయాయని పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ప్రస్తుతం ఇస్తున్న వేతనాన్ని 50 వేల రూపాయల వరకు పెంచాలని అర్హతను బట్టి ప్రమోషన్ ఇవ్వాలని పెనుకొండ డివిజన్ పి టి ఐ లు నాజ్నీన్ బేగం, కృష్ణవేణి, చాముండేశ్వరి తెలియజేశారు.



## మా నమ్మకం నువ్వే జగన్

### కార్యక్రమం సచివాలయ కన్వీనర్లు మరియు గృహ సారథులకు శిక్షణ హాజరైన ఎమ్మెల్యే శంకర్ నారాయణ

పెనుకొండ రూరల్ ఫిబ్రవరి 17 మనం న్యూస్

మండల పరిధిలోని అమ్మవారి పల్లి గ్రామంలో సచివాలయ కన్వీనర్ మరియు గృహసారథులకు శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్యసాయి జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్ నారాయణ హాజరయ్యారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్నారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థతోపాటు గృహ సారథులు కన్వీనర్లు ఎంపిక చేయడం జరిగింది ప్రతి ఇంటికి వెళ్లి వారికి కేటాయించిన సమయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించడంతోపాటు వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలన్నారు బాధ్యతగా ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన విధంగా పనులు చేయాలని 2024 లో వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అమ్మవారు పల్లి ఎర్రమంచి వెంకటగిరి పాలెం మునిమడుగు దుద్దే బండ గుంటూరు పంచాయతీల సచివాలయ కన్వీనర్ గృహసారథులు ఎంపీపీ గీతా రామ్మోహన్ రెడ్డి జెడ్పిటిసి శ్రీరాములు మండల కన్వీనర్ నాగులూర్ బాబు సింగల్ విండో ప్రెసిడెంట్ మునిమడుగు శ్రీనివాసులు పొగాకు రామచంద్ర దివాకర్ రెడ్డి మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

### చంద్రబాబు అరెస్ట్ ను నిరసిస్తూ టిడిపి శ్రేణుల ఆందోళన.



అనంతపురం. ఫిబ్రవరి 17 మనం న్యూస్ : తెలుగుదేశం అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ శుక్రవారం సాయంత్రం అనంతపురం నగరంలో టిడిపి శ్రేణులు ఆందోళన నిర్వహించారు. నల్ల రిబ్బన్లు కట్టుకుని టార్చిలైట్ల వెలుతురులో నిరసన తెలిపారు. వైసీపీ అరాచకాలు రాష్ట్రంలో మితి మీరుతున్నాయన్నారు. ప్రతిపక్షాలను అణచి వేయాలని చూస్తున్నారన్నారు. చంద్ర బాబు ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దేశం నాయకులు మారుతి కుమార్ గౌడ్, దేవల్ల మురళి, సరిపూటి రమణ, డిష్ నాగరాజు, కూచి హరి, ముక్తియార్ ,గుర్రం నాగభూషణ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు దారుణ హత్య...



సోమందపల్లి,ఫిబ్రవరి17(మనంన్యూస్) : మండల కేంద్రంలోని ముస్లిం స్మశాన వాటికలో కుమ్మరి మోపిరి అనే యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు సంఘటన స్థలానికి చేరుకున్న సోమందపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు ఎస్సై మాట్లాడుతూ రెండు రోజుల క్రితమే హత్య జరిగి ఉండవచ్చని తెలిపారు ఈ హత్య కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు

# కంచెకు నిప్పు..!

## మామిడి మొక్కలు ఆహుతి
## పోలీసులకు ఫిర్యాదు



**ముదిగుబ్బ ఫిబ్రవరి 16, మనం న్యూస్**

ముదిగుబ్బ శివారు ప్రాంతంలోని దొరిగల్లు రోడ్డులోని వీరభద్రస్వామి కట్టకు ఆనుకుని ఉన్న అబిదాబీకి చెందిన మామిడితోట చుట్టూ వేసిన కంచెకు నాగలగుబ్బల గ్రామానికి సుధాకర్ అనే వ్యక్తి నిప్పు పెట్టాడని బాధితురాలు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె అందించిన వివరాల మేరకు తన తోటకు ఆనుకునే సుధాకర్ పొలం ఉందని, తన తోట దాటి ఆవలి వైపున్న తన పొలానికి వెళ్లాల్సి ఉందని, ఈ నేపథ్యంలో తన కంచెకు నిప్పు పెట్టాడని, కంచెతో పాటు 20 మామిడి మొక్కలు అగ్నికి ఆహుతయ్యాయని వాపోయారు.

ఈ విషయమై ఎందుకిలా చేసావు, గతంలో కూడా ఇలాగే చేసావు అని సుధాకర్ ను అడిగితే నీ చేతనైంది చేసుకోపో అంటూ బెదిరించాడని వాపోయారు. పైగా మద్యం సేవించి వచ్చి మహిళ అనే సంస్కారం లేకుండా అమర్యాదగా మాట్లాడుతూ వెటకారంగా నవ్వుతూ వెకిలి చేష్టలు చేస్తున్నాడని పోలీసులకిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

తాను నిత్యం తోట వద్దకు ఒంటరిగా వెళ్తుంటానని, తనకు సుధాకర్‌తో అపాయముందని, ఇతని బారి నుంచి కాపాడాలని ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు. తనకు జీవనాధారమైన తోటలో మామిడి మొక్కలను సాగుచేసానని, కంచెతోపాటు మామిడి మొక్కలు అగ్నికి ఆహుతై తీవ్ర నష్టం వాటిల్లిందని, నిందితుడి పై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరారు.

# సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**పెనుకొండ మనం న్యూస్ ఫిబ్రవరి 17**



పట్టణ పరిధిలోని ప్రభుత్వ వైద్యశాలలో వివిధ గ్రామాల నుండి వైద్య పరీక్షల కొరకు వచ్చినటువంటి గర్భిణీ స్త్రీలకు సహాయకులకు అనారోగ్యముతో వచ్చినటువంటి రోగులకు ఆరోగ్య కార్యకర్తలకు శుక్రవారం సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు .వైద్య పరీక్షల అనంతరం, నారాయణ సేవలో భాగంగా వంద మందికి కేసరి బాత్ పొంగల్ అన్నము, సాంబారు పెరుగన్నము వాటర్ పాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి హెచ్ఎంటి కాలనీలో ఉన్న కీర్తిశేషులు బి జయరామిరెడ్డి బి లక్ష్మీదేవమ్మ సహకరించినారు వీరికి, వీరి కుటుంబ సభ్యులందరికీ భగవాన్ బాబా యొక్క కృపా కటాక్షములు ఆయు ఆరోగ్యం ఐశ్వర్యములు కలగాలని సత్య సాయి సేవా సమితి సభ్యులు తెలియజేశారు.

# లక్ష్మీ నరసింహ స్వామిదేవస్థానమునకు ఎల్ఈడి స్క్రీన్ విరాళము



**కదిరి ఫిబ్రవరి17 మనం న్యూస్:**

శ్రీస్వామి వారి ప్రచార కార్యక్రమములో ఆలయములో భక్తులు ప్రచార నిమిమిత్తం పెద్ద ఎల్ఈడి స్క్రీన్ ను కదిరి కెనరా బ్యాంకు,వారు దేవస్థానమునము విరాళముగా అందజేశారు, ఆలయ పాలకమండలి చైర్మన్ జరిపిటి గోపాలకృష్ణ, ఆలయ సహాయ కమిషనర్ గురు ప్రసాద్, దేవస్థానము ప్రధాన అర్చకులు శ్రీ.ఎ.వి.నరసింహచార్యులు, ముఖ్య అర్చకులు శ్రీ.ఎ.డి.అంజన్ కుమార్ చార్యులు,సమక్షమున దేవస్థానమునకు కానుకగా అందజేశారు, ఈ సందర్భంగా దాతలకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి చిత్రపటం శేష వస్త్రం లడ్డు ప్రసాదములు అందజేశారు,ఈ కార్యాక్రమములో కెనరా బ్యాంకు డివిజినల్ మేనేజర్ వై.వి.రాంప్రసాద్ రెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ సాయినాథ్ రెడ్డి, రికవరి మేనేజర్ ఎ.చంద్రశేఖర్ రెడ్డి, కదిరి బ్రాంచ్ మేనేజర్ సి.యన్.మధుసుధన్ ఆలయ వీఆర్వో రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన శ్రీ మారెమ్మదేవి ఆలయం...

**గోరంట్ల ఫిబ్రవరి 17మనం న్యూస్ :**

గోరంట్ల పంచాయతీ పరిధిలోగల గుమ్మయ్య గారి పల్లి లో వెలిసిన శ్రీ మారెమ్మ దేవి ఆలయంలో మహాశివరాత్రిని పుష్కరించుకొని రాజ పురోహితులు భాస్కర్ తారనాథ్ శర్మ మరియు మేఘనాథ్ శర్మ ఆధ్వర్యంలో



మారెమ్మ ట్రస్ట్ చైర్మన్ దేవి స్వామి ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఐదు గంటల 30 నిమిషాలకు లోక కళ్యాణార్థం,విశ్వశాంతి కొరకు శివపార్వతుల కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నారు. శనివారం వేకువ జామునే శివునికి రుద్రాభిషేకం, సాయంత్రం భజన కార్యక్రమాలు జరుగుతాయని ఈ దైవ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని పాల్గొని ఆ మహాశివుని అనుగ్రహం పొందాలని మారెమ్మ ట్రస్ట్ చైర్మన్ దేవి స్వామి తెలిపారు.



# గ్రామాల్లో ప్రజలు ఐకమత్యంగా ఉండాలి : ఎస్ఐ కే గోపినాథ్

**ఓబుల దేవర చెరువు ఫిబ్రవరి17 మనం న్యూస్:**

గ్రామాల్లో ప్రజలు ఐకమత్యంతో ప్రశాంతంగా జీవించాలని ఎస్ ఐ కే గోపి నాథ్ గ్రామస్తులకు సూచించారు, శుక్రవారం ఆయన మండల పరిధిలోని చెరువు మునియప్ప గారి పల్లి లో గ్రామస్తులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజలు ఎటువంటి తగాదాలు అసాంఘిక కార్యకలాపాలు జోలికి వెళ్లకుండా గ్రామాల్లో ప్రశాంతంగా జీవించాలని అలాగే సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రాముడు. అల్లాబకశ్. తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారుద.

# రోడ్డు నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు ఎస్ఐ కే గోపినాథ్



**ఓబుల దేవర చెరువు ఫిబ్రవరి17 మనం న్యూస్:**

వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని ఎస్ ఐ కే గోపీనాథ్ తెలిపారు, శుక్రవారం ఆయన కదిరి హిందూపురం ప్రధాన రహదారిపై వాహనాలను తనిఖీ నిర్వహించారు, ఈ సందర్భంగా రోడ్డు నిబంధనలు పాటించని వారిపై అపరాధ రుసుం విధించారు, అనంతరం వాహనదారులకు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి, వాహన రికార్డులు అన్ని ఉంచుకోవాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలి, మద్యం సేవించి వాహనాలు నడపరాదు అంటూ వాహనదారులకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో వెంకట్రాముడు అల్లా బాకాష్. తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరహాల్ పంచాయతీ పైప్ లైన్ లీకేజి



- **20 రోజులైనా పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి**
- **సగానికే మరమ్మత్తులు, ప్రమాదం జరిగే అవకాశం**
- **లీకేజ్ నీటితో పంట భూమి నాశనం**
- **రైతు అభిషేక్ ఆవేదన**

**బొమ్మనహాల్, ఫిబ్రవరి17 మనం న్యూస్:**

పంట భూమి లోకి పంచాయతీ నీటి పైప్ లైన్ లేకేజీ పంట భూమిలోకి చేరి బీడు భూమిగా మారిన పట్టించుకోని స్థానిక పంచాయతీ కార్యదర్శి.పూర్తి వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని ఉప్పర హోల్ క్రాస్ సమీపాన గల అభిషేక్ తన పంట భూమి లోకి ఉప్పర హోల్ పంచాయతీ



త్రాగునీటి పైప్ లైన్ లీకేజీ అయి దాదాపు నెలలు గడుస్తున్నా ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదని , స్థానిక పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు ఫోన్ కాల్ లో విన్నవించుకున్నప్పటికీ ఫలితం శూన్యమని ఆవేదన వ్యక్తం చేసాడు. ఇప్పటికే తన 7 ఎకరాల పంట భూమి ఉండగా అందులో ఈ పైప్ లైన్ లీకేజ్ కావడం ఆ నీరు తన పంట భూమిలోకి చేరి ఇప్పటికే దాదాపు 40 సెంట్లు భూమి భంజర బీడుగా మారి పంట సాగు చేసుకోలేకపోతున్నానని. మిగిలిన భూమిలోకి కూడా చేరి ఇంకా ఎక్కువశాతం భూమి భీడుగా మారే అవకాశలు ఉన్నాయని ఆవేదన వ్యక్త పరిచాడు.ఈ నేపథ్యంలో పలుమార్లు పంచాయతీ త్రాగునీరు మోటర్ ఫీజ్ లు తీసేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూస్తున్నప్పటికీ అధికారులు మాత్రం మౌనంగా వ్యవహరిస్తున్న తీరుపై మండిపడ్డాడు. గతంలో పంచాయతీ కార్యదర్శి కి ఫోన్ కాల్ చేయగా నేడు,రేపు అంటూ కారణాలు చెబుతూ కాలయాపన గడుపుతూ నిన్నటి రోజున ముగ్గురు వ్యక్తులతో పైప్ లైన్ కనిపించే విధంగా సుమారు 3 అడుగులు గుంతను తవ్వి పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేపట్టకుండ వదిలేసారని ఆ గుంత ఉప్పరహాల్ క్రాస్ నుండి ఉప్పరహాల్,శ్రీధరగట్ట, గ్రామాలకి ప్రధాన రహదారి కావడం గమనర్హం. ఈ నేపథ్యం లో ఆ గుంత వలన ప్రయాణికులకు, పిల్లలకు ప్రమాదంగా మారే అవకాశం ఉందని మండిపడ్డాడు.ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు పర్యవేక్షణ చేసి తన పంట భూమి లోకి ఆ నీరు చేరకుండా పూర్తిస్థాయిలో మారమ్మత్తులు చేపట్టాలని రైతు అభిషేక్ కోరాడు.

## నేడు శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనానికి విచ్చేయుచున్న హైకోర్టు జడ్జి

కదిరి ఫిబ్రవరి17 మనం న్యూస్: కదిరి పట్టణములో స్వయంభుగా వెలశియున్న శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనార్థము ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి .బట్టు దేవానంద్ కుటుంభ సమేతము గా శనివారము ఉదయము 8.00 గంటల కు శ్రీస్వామి వారి దర్శనార్థము వస్తున్నట్లు ఆలయ పాలకమండలి చైర్మన్ జెరిపిటి గోపాలకృష్ణ, ఆలయ సహాయ కమిషనర్ గురు ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆటో కలకలం..!

**రైల్వే స్టేషన్ లో పార్కింగ్**

**రైల్వే పోలీసుల జోక్యం**

**వారం రోజులుగా అనుమానాస్పదం**

**ఎట్టకేలకు కథ సుఖాంతం**



**ముదిగుబ్బ ఫిబ్రవరి 16, మనం న్యూస్.**

ఓ ఆటో కలకలం రేపింది. అది కూడా ఎక్కడో కాదు రైల్వేస్టేషన్ ఆవరణలో పార్కింగ్ చేయడం వివాదాస్పదమైంది. ఒక రోజు కాదు ఏకంగా వారం రోజులు అంతా ఒకే చోట ఉండిపోవడంతో అనుమానం కలిగింది. ఈ విషయం ప్రయాణీకుల ద్వారా తెలుసుకొని స్టేషన్ మాస్టర్ రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. చివరికి పోలీసుల జోక్యంతో కథ సుఖాంతం అయింది. వివరాల మేరకు రైల్వే పోలీసులు రంగంలోకి దిగి ఆటోకు ఉన్న వెహికల్ నెంబర్ ఆధారంగా సంబంధిత రోడ్డు రవాణా అధికారి కార్యాలయంలో అధికారులతో మాట్లాడారు. ఆటో నెంబర్ను కనిపెడుతూ యజమాని పేరు, ఊరు, చిరునామా తదితర వివరాలను సేకరించారు.. అనంతపురం నగరానికి చెందిన జాఫర్కు చెందినదిగా గుర్తించారు. సదరు యజమానికి ఉన్న నెంబర్ ఆధారంగా ఫోన్ చేసి ఇక్కడికి పిలిపించి మందలించారు. ఇలా స్టేషన్లో ఇన్ని రోజులుగా రాంగ్ పార్కింగ్ చేసి ఉంచడంపై పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. ఇన్ని రోజులుగా ఇక్కడ ఎందుకు ఉంచావు అని చెప్పి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి విచారణ అనంతరం చివరకు ఆ యజమానికి అప్పగించారు. అందరూ ఊపిరి పీల్చున్నారు. దీంతో కథ సుఖాంతమైంది.

## గృహప్రవేశానికి హాజరైన చౌలూరు మధుమతి

**చిలమత్తూరు మనం న్యూస్ ఫిబ్రవరి 17:**



వైఎస్ఆర్సిపి నాయకుడు మిథున్ టెక్నాలజీస్ అధినేత టేకులోడు భాస్కర్ రెడ్డి మండల కేంద్రంలో నూతన గృహాన్ని నిర్మించారు ఈ మేరకు శుక్రవారం గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి దివంగత నాయకుడు చౌలూరు రామకృష్ణారెడ్డి సోదరి వైఎస్ఆర్సిపి మహిళా నేత మధుమతి రెడ్డి హాజరయ్యి శుభాకాంక్షలు తెలియజేశారు.. అనంతరం ఆమె చేనేపల్లికి వెళ్లి పలువురు కార్యకర్తలు పరామర్శించారు అనంతరం చేనేపల్లిలో వైఎస్ఆర్సిపి కార్యకర్త చౌడప్ప సాగుచేసిన చెరుకు పంటను ఆమె పరిశీలించి బెల్లం తయారీ కేంద్రానికి వెళ్లి పంట గురించి ఆరా తీశారు.. కాసేపు ఆమె బెల్లం తయారీ విధానం గురించి తెలుసుకొని స్వయంగా చెరకు పాలను తీసి, బెల్లం ఉంటలను చేశారు... కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి వాల్మీకి సోము .వాల్మీకి హరి చౌడప్ప .నాగరాజ్ స్వామి వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు.

# శివరాత్రి వేడుకలకు ముస్తాబైన సోమేశ్వరాలయం.

### -ఉప సర్పంచ్ రాజారెడ్డి శివ స్వామి ఆధ్వర్యంలో శివరాత్రి ఉత్సవాలు.





**గోరంట్ల ఫిబ్రవరి 17మనం న్యూస్:**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకుని పట్టణంలోని ద్యామరోడ్డు వద్దగల సోమేశ్వర ఆలయం, ప్రధాన పట్టణ ప్రధాన రహదారి లో ఉన్న మాధవరాయ దేవాలయం, గంగంపల్లి రోడ్డు లోగల శివాలయం ఆలయాలు విద్యుత్ దీపాల వెలుగుల్లో కనువిందు చేస్తున్నాయి. శనివారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు కొనసాగుతాయని అర్చకులు తెలిపారు. గోరంట్ల పంచాయతీ ఉపసర్పంచ్ రాజారెడ్డి శివ స్వామి ఆధ్వర్యంలో నేడు శనివారం శివరాత్రి పండుగ ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఈ సందర్భంగా రాజారెడ్డి శివ స్వామి మాట్లాడుతూ.. శివరాత్రి పర్వదిన సందర్భంగా ప్రతి ఏటా శివమాల ధరించి, శివాలయంలో 42 రోజులు శివుని దీక్ష చేయడం ఆనవాయితీగా వస్తోందని ఈ సందర్భంగా శివరాత్రి పండుగ రోజు ఉదయం రుద్రాభిషేకం మహాహెూమం, శివపార్వతుల కళ్యాణం, ప్రత్యేక పూజలు జరుగుతాయని, సాయంత్రం విద్యుత్ అలంకరణలతో హంస వాహనంపై శివపార్వతుల ఊరేగింపు మహెూత్సవ కార్యక్రమం కేరళ వాద్య కళాకారులచే, గ్రామోత్సవం నిర్వహిస్తామని, భక్తులు ప్రజలు ప్రతి ఒక్కరూ హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని రాజారెడ్డి శివ స్వామి తెలిపారు

# ప్రజా వ్యతిరేక విదానాలను ఆవలంభిస్తున్న ప్రభుత్వం. ఇక చాలు ఇంటికి పంపుదాం.. తెలుగుదేశం పార్టీ శ్రేణులు.





**అనంతపురం. ఫిబ్రవరి 17 మనం న్యూస్**

ప్రజా వ్యతిరేక విదానాలను ఆవలంభిస్తున్న వై.సి.పి. ప్రభుత్వాన్ని గద్దె దింపే రోజులు దగ్గర పడుతున్నాయని అనంతపురం తెలుగుదేశం శ్రేణులు పేర్కొన్నారు.శుక్రవారం అనంతపురం నగరంలోని రెండవ డివిజన్ లో తెలుగు దేశం శ్రేణులు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో దేశం నాయకులు మారుతీ కుమార్ గౌడ్, దేవళ్ళ మురళీ, డిష్ నాగరాజ్, సరిపూటి రమణ, గుర్రం నాగభూషణ, కృష్ణవేణి, కూచి హరి, సుధాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వై.సి.పి. అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలకు కష్టాలు అధికం ఆయ్యాయన్నారు.

పన్నులు పెంచి, నిత్యావసర వస్తువుల ధరలను పెంచి పేద మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచారన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వాన్ని రాబోవు ఎన్నికల్లో చిత్తు, చిత్తుగా ఓడించాలన్నారు.ఈ సందర్భంగా దేశం నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. నగరంలో ఎక్కడ చూసినా అపరిశుభ్రత నెలకొందని,ఎప్పటికప్పుడు మురికి కాలువలు శుభ్రం చేయడం లేదని పలువురు ప్రజలు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా మహిళా ఓటర్ కుల్లాయమ్మ మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ఎదురు చూస్తున్నామన్నారు. ఈసారి ఓటుతో వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెబుతామన్నారు.రోడ్లు పాడైపోయాయని రోడ్లు వేయించాలని, ఇళ్ళు మంజూరు చేయించాలని,రేషన్ కార్డులు, పెన్షన్లు కావాలని కోరారు.ఇందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు సమాధానమిస్తూ నగర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి గతంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ఏదైనా అభివృద్ధి జరిగిందా అని ప్రజలను ప్రశ్నించారు.. ఒక్క అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు.వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో తెలుగుమహిళలు ధనలక్ష్మి, వరలక్ష్మి, నాయకులు సున్నం శ్రీనివాసులు, ఆటో శంకర్, మార్కెట్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల కోసం హైకోర్టుకు వెళ్లిన గోనుగుంట్ల.

**తొలగించిన పెన్షన్ లను యధా విధిగా కొనసాగించాలని ఆదేశించిన కోర్టు. సూరన్నను సత్కరించిన లబ్ధిదారులు.**



**ధర్మవరం. ఫిబ్రవరి 17 మనం న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం వివిధ కారణాలతో సామాజిక భద్రతా పింఛన్లు తొలగించడంతో వాటిపై హై కోర్టును ఆశ్రయించి విజయం సాధించారు గోనుగుంట్ల సూర్యనారాయణ.ఇందుకు హర్షం వ్యక్తం చేస్తూ లబ్ధిదారులు అతడిని గజమాలతో సత్కరించారు. బత్తలపల్లి మండలంలోని పలు గ్రామాలకు చెందిన పలువురు పెన్షన్లు కోల్పోయి తమ గోడును మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ వద్ద వెళ్ళబోసుకున్నారు. స్పందించిన గోనుగుంట్ల సూర్యనారాయణ వెంటనే హైకోర్టు ఆశ్రయిం చారు.పేద ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. తొలగించబడిన పింఛన్లు పునరుద్దరించాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులకు కోర్టు ఉత్తర్వులు అందిన వెంటనే పేద ప్రజలకు పెన్షన్లు పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టారు. శుక్రవారం ధర్మవరం పట్టణంలోని గోనుగుంట్ల క్యాంపు కార్యాలయంలో బత్తలపల్లి మండల నాయకులు, కోర్టు ద్వారా లబ్ది పొందిన పెన్షన్ దారులు ఆనందంతో మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణను గజమాలతో సత్కరించారు.మిఠాయిలు పంచుకున్నారు.

# పేస్ యాప్ విధానాన్ని ఉపసంహరించాలని ఎమ్మెల్యే కి వినతి

పెనుకొండ మనం న్యూస్ ఫిబ్రవరి 17



ఫేస్ యాప్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో పెనుకొండ ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్ నారాయణ కు సిఐటియు నాయకులు వినతిపత్రం సమర్పించారు .ఈ సందర్భంగా సిఐటియు నాయకులు తెలుపుతూ ...పారిశుధ్య కార్మికుల జీతాలకు ఉద్యోగాలకు ఎసరు పెట్టే పేస్ యాప్ విధానాన్ని వెంటనే ఉపసంహరించాలని, పారిశుధ్య పర్మినెంట్ సిబ్బందితోపాటు ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికుల రోజువారి పని సంబంధించిన హాజరు విధానంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న మార్పులు జీతాలుగా కాక ఉద్యోగాలు కూడా ఏసురపెట్టే ప్రమాదం ఉందని దీనిలో దాగి ఉన్న జీవో నెంబర్ 159 ప్రకారం 2023 జనవరి 16వ తేదీ నుండి అమలులోకి తెచ్చారని ఈ కొత్త హాజరు విధానం ద్వారా ఎవరి సెల్ ఫోన్ లో వారే స్వయంగా ప్రభుత్వం నిర్ణయించిన ప్రదేశంలోని నిలబడి పోటు తీసి ప్రభుత్వం తయారుచేసిన యాప్ ద్వారా హాజరు పంపించాలని కార్మికుల్లో అత్యధిక శాతం మంది చదువు రానివారు యాప్ డౌన్లోడ్ చేసుకొని పంపించగల అనుభవం అసలే లేని వారిని అటువంటి వారితో తమ ఫోటోలు తామే తీసుకొని హాజరు పంపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం కార్మికుల్లో వీధిపాలు చేయడం తప్ప మరొకటి కాదని ప్రభుత్వం చెప్పినట్లుగా తన ఫోటో తను తీసుకొని పంపించకపోతే తాను రోజంతా పనిచేసిన వృధా కిందే లెక్క అవుతుందని ఎందుకంటే సక్రమంగా ఫోటో పంపకపోతే ఆ కార్మికుడు హాజరు పడదని హాజరు పడకపోతే జీతం కట్ అవుతుందని వరుసగా నాలుగు లేక ఐదు రోజులు హాజరు పడకపోతే పని దొంగ క్రింద లెక్క కట్టి ఉద్యోగం ఊడబీకే ప్రమాదం ఉందని, ఈ విధానం పూర్తిగా అమలు అయితే పండగలు ఇతర సెలవులు కూడా అమలు కావని కార్మికులు బానిసల్లాగా పని చేయాల్సి ఉంటుందని ,ఇంతటి ప్రభావాన్ని తెచ్చే నూతన హాజరువిధానాన్ని తక్షణమే రద్దు చేయాలని, సిఐటియు డిమాండ్ చేస్తున్నదని అదేవిధంగా కార్మికుల యొక్క చదువులో చైతన్యం స్మార్ట్ ఫోన్లు మీద అనుభవం లేకపోవడానికి ఏమాత్రం పట్టించకుండా నిరంకుశంగా ఈ విధానాన్ని అమలు చేయడాన్ని ఖండిస్తున్నామని కార్మికులందరికీ అవసరమైన పనిముట్లు రక్షణ పరికరాలు భద్రత సౌకర్యాలు సకాలంలో అందిస్తామని, సాధారణంగా మృతి చెందిన కార్మికుల కుటుంబానికి రెండు లక్షల ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా కింద చెల్లిస్తామని పర్మినెంట్ సిబ్బందికి సంబంధించిన తదితర సమస్యలు పరిష్కరిస్తామని 7 నెలల క్రింద ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి నేటికీ అమలు కాలేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ కార్మికుల శ్రమను గుర్తించి ఫేస్ యాప్ విధానాన్ని వెంటనే ఉపసంహరించాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ , సిఐటియు జిల్లా నాయకులు పై పల్లి గంగాధర్, వజ్రం నాగప్ప ,పారిశుద్ధ కార్మికుల యూనియన్ నాయకులు చిన్న వెంకటేష్, రిక్షా నర్సింహులు, తిప్పన్నా ,నరసింహులు ,గజేంద్ర, శాంతమ్మ, గంగ రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నిజం నిప్పులాంటిది...

## మాజీ ఎమ్మెల్యే జెసిపిఆర్

**ఉల్లికల్లు సమీపంలో ఉన్నపెన్నా నది వద్ద చేసిన ఆందోళన సక్సెస్.**

**పెద్ద పప్పులు ఇసుక రీచ్ లో తన కీలకు వెళ్లిన అధికారులు.**

**ఇసుక రిచ్ లోకి నీళ్లు రావడంతో అవాక్కైనా అధికారులు.**











తాడపత్రి, ఫిబ్రవరి 17, మనం న్యూస్ :

పెద్దబ్బాపురం మండల పరిధిలోని ఉల్లికల్లు గ్రామ సమీపంలో ఉన్న పెన్నా నది వద్ద ఉన్న ఇసుక రీచ్ లో అక్రమ ఇసుక మాఫియా ఆగడాలు ఎక్కువగా కావడంతో మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి రైతులతో చేసిన ఆందోళన సక్సెస్ అయ్యింది. నిజం నిప్పులాంటిదని ఇసుక రిచ్ వద్దకు తన కీలకు వెళ్ళిన అధికారులకు రీచ్ లో ఉండగానే చాగల్లు ప్రాజెక్టు నీరు వదలడంతో అధికారులు నివ్వరపోయారు. నిజాలు బట్టబయలు తాయని అమాంతంగా నీరు వదిలారని తనిఖీలకు వెళ్లిన అధికారులే ముక్కు మీద వేలు వేసుకున్నారు. నీళ్లు వదిలిన అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు అధికారులు ఆరా తీస్తున్నారు.. వివరాల్లోకి వెళితే పెద్దపప్పూరు మండల పరిధిలోని ఉల్లికళ్ళ గ్రామ సమీపంలో ఉన్న ఇసుక రీచ్ లో ఎటువంటి పర్మిషన్ లేకుండా వందలాది లారీలతో అక్రమ ఇసుక తరలిస్తుండడంతో మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి రైతులతో ఇసుక మాపియా ఆగడాలను అడ్డుకున్నారు. ఏసు ప్రభాకర్ రెడ్డి ఆందోళన చేస్తుంటే ఇక్కడ పర్మిషన్ లేదు వెంటనే వెళ్ళిపోవాలని పోలీసులు హుకుం జారీ చేశారు. ఇసుక రీచ్ కు పర్మిషన్ ఉంటే చూపాలని మాజీ ఎమ్మెల్యే జెసిపిఆర్ పోలీసులను నిలదీయడంతో పోలీసులు వెంటనే మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డిని అరెస్టు చేసి పోలీసులు పలు గ్రామాల వైపు తిప్పుతూ ఎట్టకేలకు పెద్దపప్పూరు పోలీస్ స్టేషన్ కు జెసి ప్రభాకర్ రెడ్డిని తరలించారు. ఇసుక మాఫియా ఆగడాలపై జేసీ ప్రభాకర్ రెడ్డి కలెక్టర్ తో పాటు వివిధ శాఖల అధికారులకు ఫిర్యాదు చేయడంతో శుక్రవారం పెద్దాపురం మండలం ఉల్లికల్లు గ్రామ సమీపంలో ఉన్న ఇసుక రీచ్ వద్దకు తనిఖీలు చేయడానికి అధికారులు వెళితే నిజాలు బయటపడతాయని అధికారులు ఇసుక రీచ్ లోనే ఉండగానే చాగల్లు డ్యామ్ నుంచి పెద్ద ఎత్తున పెన్నా నదిలోకి నీరు వదిలారు. దీంతో అధికారులు అవాక్కయ్యారు. వెంటనే జిల్లా ఉన్నతాధికారులకు తనిఖీలకు వచ్చిన అధికారులు పెన్నా నదిలేక నీరు వద లీనా విషయం తెలియజేశారు. చాగల్లు ప్రాజెక్టు నుంచి నీటి విడుదలపై జిల్లా ఉన్నతాధికారులు ఆరాధిస్తున్నారు.

పెన్నా నదిలో ఎంతవరకు ఇసుక తవ్వకాలు అధికారులు తెలుసుకుంటారేమో అని అక్రమ ఇసుక మాఫియా బయటపడుతుం దేమోనని అమాంతంగా పెన్నా నదికి నీరు వదలడంతో పెద్దపప్పూరు మండల ప్రజలు చర్చించుకుం టున్నారు. మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి చేసిన ఆందోళన నిజం నిప్పులాంటిదని పెద్దపప్పూరు మండల ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. నియోజకవర్గంలో ఎక్కడైతే అక్రమాలు జరుగుతాయో అక్కడ నేను ఉంటానని ముందుగానే మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి తాడపత్రి నియోజకవర్గ ప్రజలకు తెలియజేశారు. ఇప్పటివరకు అయితే అక్రమ ఇసుక రవాణా అడ్డకట్ట వేసింది జెసి ప్రభాకర్ రెడ్డి అని పలువురు ప్రజలు చర్చించుకుంటున్నారు.



# పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించిన సీఐ నిరంజన్ రెడ్డి

అమడగూరు, మనం న్యూస్, ఫిబ్రవరి 17:

త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మండల కేంద్రంలో ని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలల లోని పోలింగ్ స్టేషన్ లను సీఐ నిరంజన్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. పోలింగ్ స్టేషన్ల ఆవరణంలో ఉన్న కంకర, అపరిశుభ్రతను తొలగించాలని సంబంధిత అధికారులకు సూసించారు. మండలం లో 500 పైగా పట్ట భద్రుల ఓటర్లు ఉన్నారని వారికి ఎలాంటి అసౌకర్యాలకు తావులేకుండా రెండు చోట్ల పోలింగ్ స్టేషన్ లను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికలు ప్రశాంతంగ జరిగే విధంగా సీఐ నిరంజన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమం లో ఎసై వెంకటనారాయణ, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, సిబ్బంది భాస్కర్,రత్నాకర్ చంద్రహాస్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డీస్పీ

## పండగను ప్రశాంతంగా జరుపుకోండి

అమడగూరు, మనం న్యూస్, ఫిబ్రవరి 17:



మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ను డీస్పీ డాక్టర్ యస్వంత్ శుక్రవారం తనిఖీ చేశారు.స్టేషన్ లోని రికార్డులను కేసులు వారిగా పరిశీలించి సంతృప్తి వెక్తం చేశారు.సిబ్బంది పని తీరుపై ఆరా తీశారు.ఈ సందర్బంగా డీస్పీ డాక్టర్ యస్వంత్ మాట్లాడుతూ మండలం లో అసాంఘిక కార్యక్రమాలైన పేకాటా, జూదం, వాటిపై పోలీస్ లు ప్రత్యేక దృష్టి సాధించి అసాంఘిక కార్యక్రమాలకు కళ్లెం వేయాలన్నారు.కర్ణాటక మద్యం, ఇసుక, రవాణా పై పోలీస్ లు రాత్రిపూట గస్తులు ముమ్మరం చేసి వాటిని అరికట్టెందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. మండలం లో అక్రమ మద్యం విక్రస్తున్న వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటా మని డీస్పీ హెచ్చరించారు. మండలం లోని మహా శివరాత్రి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా గొడవలకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమం లో సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్సై వెంకటనారాయణ, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, సిబ్బంది భాస్కర్,రత్నాకర్, చంద్రహాస్, మున్ని, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పర్యటన అడ్డుకోవడం హేమమైన చర్య

## మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**ఓబుల దేవర చెరువు ఫిబ్రవరి17 మనం న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా బలభద్రపురం లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చేస్తున్న బస్సు యాత్రను పోలీసులు అడ్డుకోవడం అత్యంత హేమమైన చర్య అని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు, శుక్రవారం ఆయన మనం ప్రతినిధితో ఫోన్లో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి



చంద్రబాబు నాయుడు కాన్వాయ్ నీ ముందుకు వెళ్లకుండా పోలీసుల ఆటంకాలు. సృష్టించచడం ఏకంగా పోలీసు కానిస్టేబుళ్లను రోడ్డుపై కూర్చోవడం మంచి పద్ధతి కాదన్నారు. చంద్రబాబు కాన్వాయ్ ను ముందుకు వెళ్లకుండా పోలీసులు బలభద్రాపురం వద్ద రోడ్డుకు అడ్డుగా లారీనీ పెట్టడం పోలీసు వ్యవస్థకే ఒక మచ్చ అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు, ప్రజాస్వామ్యంలో ఎవరైనా పాదయాత్రలు ,బస్సుయాత్రలు చేయవచ్చని వాటిని అడ్డుకునేందుకు పోలీస్ వ్యవస్థను వాడుకోవడం సరి కాదన్నారు, జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసినప్పుడు తమ అధినేత ఎటువంటి అడ్డంకులు సృష్టించలేదని అది జగన్మోహన్ రెడ్డి గుర్తిస్తే మంచిదని ఆయన తెలిపారు.



# తెదేపా కార్యకర్తకు ఆపన్నహస్తం

## • ప్రమాదవశాత్తు కాళ్లు పోగొట్టుకున్న వ్యక్తికి అండగా అర్బన్ బ్యాంక్ పాలకవర్గం

**అనంతపురం ఫిబ్రవరి 17, మనం న్యూస్:**

అనంతపురం నగరంలో 27వ డివిజన్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్త ప్రమాదవశాత్తు లారీ డ్రైవర్ వడ్డే వెంకటనారాయణకి రెండు కాళు విరిగాయి విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి అర్బన్ బ్యాంక్ చైర్మన్ జె ఎల్ మురళీధర్ అతనికి తక్షణ సహాయం కింద రూ,5000 అందించడం జరిగింది. కార్యకర్తకు ధైర్యం నింపిన వారిలో అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ బోయ కృష్ణ కుమార్ నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళీమోహన్. బోయ కృష్ణ కుమార్, మణికంఠ బాబు, చెక్కా నాగేంద్రబాబు, ఎన్ బి కే ఫ్యాన్స్ అధ్యక్షులు, మార్కెట్ శ్రీధర్ డిష్ ప్రకాష్.అశోక్ నగర్ నారాయణస్వామి, మైనార్టీ పార్లమెంట్ కార్యదర్శి వైయస్ జిలాన్ భాష, పిన్. రాజు, పోతులయ్య, సునీల్ రాయల్, ఎర్రి స్వామి, ఫకృభీ,చంద్రమ్మ,సుకన్య,తదితరులు పాల్గొని తమ ప్రియతమ నేత చంద్రబాబు నాయుడు కు తేదేపాలని ప్రతి కార్యకర్త కళ్ళు లాంటి వారిని వారిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. తమ వంతుగా తమ పరిధిలోని ప్రతి కార్యకర్తకు అండగా ఉండి పార్టీని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. ప్రమాదవశాత్తు కాళ్లు పోగొట్టుకున్న వెంకటనారాయణ కు ఆయన కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



# రైతే దేశానికి వెన్నెముక.

## రైతు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుంది అనే విధంగా ఉమ్మడి రాష్ట్రంలో పరిపాలించిన రఘువీరా.

**మడకశిర,ఫిబ్రవరి 17,మనంన్యూస్:**

న్యూఢిల్లీలో ఏఐసిసి ప్లీనరీ సమావేశాల సందర్భంగా వ్యవసాయ మరియు రైతు సంక్షేమం సబ్ కమిటీ,మాజీ ముఖ్యమంత్రి శ్రీ భూపేందర్ సింగ్ హుడా అధ్యక్షతన శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి ఎన్ రఘువీరారెడ్డి మరియు కమిటీ సభ్యులైన నలుగురు ఎంపీలు ఒక సీయల్పి లీడర్ ఇద్దరు మాజీ మంత్రులు ఒక రైతు సంఘం నాయకుడు పాల్గొన్నారు. రైతు కుటుంబం మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీరామ రెడ్డి గారి ఉమ్మడి కుటుంభం లో జన్మించిన రఘువీరా రెడ్డి గారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్కు అత్యంత ఆప్తుడిగా పేరున్న రఘువీరారెడ్డి పది సంవత్సరాలు వివిధ శాఖల మంత్రిగా మరియు వ్యవసాయ శాఖ లో ఆంధ్రప్రదేశ్ రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన రఘువీరా రెడ్డి. మూడు సంవత్సరాలుగా రాజకీయాలకు దూరంగా ఉంటూ సొంత పొలంలో ప్రతినిత్యం వ్యవసాయం వ్యవసాయం అంటు ఒక రైతు బిడ్డగా రైతులందరికీ ఆదర్శ ప్రియుడిగా ఉంటున్న రఘువీరారెడ్డి గారు. ఈనెల 24 నుంచి 26 వరకు కాంగ్రెస్ పార్టీ 85వ ప్లీనరీ సమావేశం జరగనున్నాయి ఇందుకోసం 21 మంది సభ్యులతో ముసాయిదా(డ్రాపింగ్) కమిటీ ఏర్పాటు చేశారు అందులో సభ్యుడిగా కూడా ఉన్నారు రఘువీరా రెడ్డి గారు. ప్లీనరీలో ముఖ్యమైన అంశం రైతులు మరియు వ్యవసాయంపై ఏర్పాటు చేసిన బృందం కి చైర్మన్ గా మాజీ సీఎం భూపేందర్ సింగ్ హూడ ,కన్వీనర్ గా మాజీ మంత్రి రఘువీరారెడ్డి గారు ప్లీనరీ సమావేశంలో చర్చించే అంశాలను ఈరోజు ఢిల్లీలో సమావేశం ఏర్పాటు చేసుకొని చర్చించే అంశాలను సిద్ధం చేసుకోవడంలో నిమగ్నమైన కమిటీ సభ్యులు వారితో పాటు వివిధ సబ్ గ్రూప్ కమిటీ సభ్యులు. పాల్గొన్నారు.

# మహా శివరాత్రి రథయాత్రను జయప్రదం చేయండి..

## - ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి

**ధర్మవరం. ఫిబ్రవరి 17 మనం న్యూస్**

పట్టణములోని శివానగర్లో గల శ్రీ బచ్చు నాగంపల్లి కాశీ విశ్వనాథ స్వామి దేవాలయంలో మహా శివరాత్రిని పురస్కరించుకొని శనివారం రథోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. శుక్రవారం అయన స్వామివారిని దర్శించు కున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ అతి పురాతమైన ఈ శివాలయం రథోత్సవ కార్యక్రమం మొట్టమొదటి సారిగా దాతలు, ప్రజల, సహాయ సహకారా లతో నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రజలందరూ సుఖశాంతులలో మెలగాలని, ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందన్నారు. శనివారం తెల్లవారుజామున 5 గంటలకు శివపార్వతుల కళ్యాణోత్సవం, ఏడున్నర గంటలకు మడుగుతేరు ఉంటుందన్నారు. మధ్యాహ్నం రెండు గంటల వరకు భక్తాదులకు దర్శన అవకాశం ఉంటుందన్నారు. అనంతరం పట్టణ పురవీధుల్లో స్వామివారిని రథము ద్వారా ఊరేగించబడునన్నారు. ఈ సమయంలో విద్యుత్ సరఫరా ఉండదని, ప్రజలు అన్యధా భావించగా సహకరించాలని కోరారు. ఈ రథోత్సవ కార్యక్రమంలో పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శివపార్వతుల ఆశీస్సులను పొంది విజయవంతం చేయాలని అయన



కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పెన్నెం గోపీనాథ్, కమిటీ సభ్యులు తో పాటు రెండవ వార్డ్ కౌన్సిలర్ వేముల జయరామిరెడ్డి, ఉక్కిసల గోవిందరాజులు, నేత ,గుర్రం రాజేంద్ర- నేత, వార్డు కౌన్సిలర్లు, దాతలు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సచివాలయ వీఆర్వో పై అవినీతి ఆరోపణలు

**బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 17, మనం న్యూస్:**

ప్రభుత్వం లోని కొందరు పాలకులకు వారధిగా పనిచేస్తున్న ఈ వీఆర్వో భూ సమస్యల గురించి ఎవరైనా వస్తే వారితో మాట్లాడిన తర్వాత వెంటనే బుక్కరాయసముద్రం గ్రామ రెవెన్యూ విఆర్వోలకు సమాచారం అందిస్తూ వారు చెప్పినట్టు విని రైతుల నడ్డి విరిచేలా వ్యవహరిస్తున్నారని తెలిసింది. ప్రజలకు జవాబు దారిగా ఉండాల్సిన ఈయన ఏవైనా సమస్యలు ఉంటే తహసిల్దారు నీ అడిగే తీర్చుకోవలసిన సందేహాలను పెడచవిన పెడుతున్నా రని తెలిసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకం గా చేపట్టిన సచివాలయ ఉద్యోగస్తుల పరిస్థితి ఇంత దారుణంగా తయారవుతుందని ఆయన కూడా బహుశా ఊహించి ఉండడేమో ఎందుకంటే అనునిత్యం ప్రజాసేవలో నిమగ్నమై ప్రజలకు సేవ చేస్తారని సచివాల యా వ్యవస్థని ఆయన నిర్మిస్తే కానీ ఈ సచివాలయ ఉద్యోగి మాత్రం పైసల కోసం అధికార పార్టీ నాయకుల కోసం విధులు నిర్వహిస్తూ ముఖ్యమంత్రి ఆశయాలను తుంగలోకి తొక్కుతున్నాడని గ్రామంలోని రైతులు బహిరంగంగా ఎమ్మార్వో కార్యాలయం బయట చర్చించుకోవడం కనిపిస్తుంది. అంతేకాకుండా జగన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఇళ్ల పట్టాల విషయంలో ఈ సచివాలయ ఉద్యోగి అనర్హులకు పట్టాలు మంజూరు అయ్యేలా అర్హులకు పట్టాలు మంజూరు కాకుండా ఆయన చతురతను బహిరంగంగానే చూపించడం ఇక్కడ మరో విశేషం. బుక్కరాయసముద్రం గ్రామంలో స్థానికంగా ఉన్న లబ్ధిదారులకు పట్టాలు మంజూరు చేయకుండా వేరే వేరే మండలాలలో ఉన్న వారికి ఇక్కడ పట్టాలు మంజూరు చేయడం మరో విశేషం, ఎక్కడో ఉన్నవారికి పట్టాలు ఈయన ఏ లాభా పేక్ష లేకుండానే మంజూరు చేయించాడా అనే విషయాలు అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారంతో మీ ముందుకు..

మొదటి పేజీ తరువాయి

## ఎన్నికల ప్రవర్తన నియమావళి

# పక్కాగా అమలు జరగాలి.

ఎన్నికల అబ్జర్వర్లు అందరూ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తిచేసేలా చూడాలన్నారు.



పార్టీల నేతలు, అభ్యర్థులు జాతి, కుల, మత, ప్రాంతీయ పరమైన విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రవర్తించ కూడదన్నారు. రాజకీయ ప్రకటనల ద్వారా కుల, మత పరమైన అభ్యర్థనలు చేయకూడదన్నారు. మసీదులు, చర్చిలు, దేవాలయాలు, ఇతర ప్రార్థనా మందిరాల్లో ఎన్నికల ప్రచారం చేయకూడదన్నారు. ఓటర్లకు డబ్బులిచ్చి ప్రలోభపెట్టడం, బెదిరించడం, ఒకరి స్థానంలో మరొకరిని ఓటరుగా వినియోగించుకోవడం వంటివి చేయరాదన్నారు. పోలింగ్ స్టేషన్కు 100 మీటర్ల పరిధిలో ప్రచారం నిర్వహించ రాదన్నారు. గడువు దాటాక కూడా ప్రచారం చేయ డం, పోలింగ్ స్టేషన్కు ఓటర్లను తీసుకురావడం, తిరిగి తీసుకువెళ్లడం, వంటివి నిషిద్ధమన్నారు. ప్రజల ఇళ్ల ముందు నిరసన ప్రదర్శనలు చేయ డం, పికెటింగ్లు చేయడం వంటివి ఎన్నికల నిబంధనలకు విరుద్ధమన్నా రు. అనుమతి లేకుండా ఇళ్లపై జెండాలు ఎగరవేయడం, బ్యానర్లు కట్టడం, గోడలపై నినాదాలు రాయడం, పోస్టర్లు అతికించడం చేయరా దన్నారు. రాజకీయ పార్టీల సభలు నిర్వహించాలనుకున్నప్పుడు ముందుగా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సభ నిర్వహణ ప్రదేశం, సమయం గురించి తప్పకుండా తెలపాలన్నారు. దాన్ని బట్టి పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ వంటి అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటారన్నారు. సభలు, సమావేశాలు ఏర్పాటు చేయాలనుకునే చోట ఏమైనా నిషేధాజ్ఞలు ఉన్నాయా అని అభ్యర్థులు ముందుగానే తెలుసుకోవాలన్నారు. నిషేధాజ్ఞలు అమలయ్యే ప్రదేశాల్లోకి ప్రవేశించినప్పుడు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలన్నారు. లౌడ్స్పీ కర్లు ఏర్పాటు చేయాలనుకుంటే ముందుగానే అనుమతి తీసుకోవాలన్నా రు.. సభలకు ఎవరైనా భంగం కలిగించేలా ప్రవర్తిస్తే... నిర్వాహకులు వారిపై నేరుగా దాడులకు పాల్పడకూడదన్నారు. పోలీసులకు సమాచారం అందించాలన్నారు. పార్టీలు.. ఊరేగింపులకు అధికారుల నుంచి ముందుగా అనుమతి పొందాలన్నారు. ఎప్పుడు మొదలవుతుంది? ఎక్కడి నుంచి మొదలవుతుంది? ఏ మార్గం గుండా వెళుతుంది? తదితర వివరాలన్నీ ముందే పోలీసులకు సమర్పించాలన్నారు. ట్రాఫిక్కు ఇబ్బంది కలగకుండా నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశా లు, ఊరేగింపులకు ఇతర పార్టీల నాయకులు, వారి అనుచరులు వాటికి భంగం కలిగించకూడదన్నారు. కరపత్రాలు పంచరాదన్నారు. ఒకపార్టీ వేసిన పోస్టర్లను వేరే పార్టీ వారు తొలగించకూడదన్నారు. రెండు అంత కంటే ఎక్కువ పార్టీలు ఒకేదారిలో ఒకే సమయంలో ఊరేగింపు నిర్వహిం చాలనుకుంటే... ముందుగానే పోలీసులను సంప్రదించాలన్నారు. ఊరేగింపులు ఎదురెదురుగా రాకుండా, ట్రాఫిక్కు ఇబ్బంది కలుగకుండా పోలీసులు చర్యలు తీసుకుంటారన్నారు. పోలింగ్ రోజున ఓటర్లు ప్రశాం తంగా, ప్రజాస్వామికంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలు కల్పించాలని,ఇందుకు అన్ని పార్టీల నేతలు ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులకు సహకరించాలన్నారు. పోలింగ్ బూత్లలో కూర్చునే పార్టీల ప్రతినిధులకు అధికార గుర్తింపు కార్డులు విధిగాఅందజేయాలన్నారు. వీటిపై పార్టీల గుర్తులు, పేర్లు ఉండకూడదన్నారు. ఎన్నికలకు 48 గంటలకు ముందుగా ప్రచారం చేయకూడదని, ప్రచార రూపంలో ఎస్ఎంఎస్లు కూడా నిషేధమన్నారు. పోలింగ్రోజు, అంతకు 24 గంటల ముందు మద్యం పంపిణీ చేయకూడదన్నారు. అభ్యర్థులు, వారి అనుచరులు పోలింగ్బూత్ల సమీపంలో ఏర్పాటుచేసే శిబిరాల్లో పెద్ద సంఖ్యలో గుమిగూడి ఉండరాదన్నారు. అధికార పార్టీ నేతలు అధికార దుర్వినియోగానికి పాల్పడకూడదన్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుంచి ఎన్నికల వ్యయం అమల్లోకి వస్తుందన్నారు. టీవీల్లో ప్రకటనలు ఇచ్చే ముందు దానికి సంబంధించిన సీడీని ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన కమిటీకి చూపించి, అనుమతి పొందాలన్నారు. ఎన్నికల నియమావళి వెలువడ్డాక ఎలాంటి గ్రాంట్లు, చెల్లింపులు చేయకూడదని, కొత్త పథకాలు ప్రకటించకూడదన్నారు. శంకుస్థాపనలు చేయకూడదని, రహదారుల నిర్మాణం, తాగునీటి వసతులపై హామీలు ఇవ్వకూడదన్నారు.